JORDAR NEWS
విన్న అవినీతి అంతం - అదే మా పంతం
RNI NO.TGTEL/25/A5224
జోర్దార్ తెలుగు దినపత్రిక
JORDAR TELUGU DAILY
అవినీతి అంతం - మా పంతం
తెలంగాణ & ఆంధ్రప్రదేశ్
రెండు తెలుగు రాష్ట్రాల్లో ఖాళీగా ఉన్న మండలాలు, నియోజకవర్గాలు, జిల్లాల్లో జోర్దార్ దినపత్రికలో పనిచేయుటకు మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయి స్టాఫ్ రిపోర్టర్లు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి.
9848811424

RNI NO.TGTEL/25/A5224

# జోర్దార్

JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక

అవినీతి అంతం - మా పంతం

JORDAR NEWS
విన్న అవినీతి అంతం - అదే మా పంతం
RNI NO.TGTEL/25/A5224
జోర్దార్ తెలుగు దినపత్రిక
తెలంగాణ & ఆంధ్రప్రదేశ్
రెండు తెలుగు రాష్ట్రాల్లో ఖాళీగా ఉన్న మండలాలు, నియోజకవర్గాలు, జిల్లాల్లో జోర్దార్ దినపత్రికలో పనిచేయుటకు మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయి స్టాఫ్ రిపోర్టర్లు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి.
9848811424

కరీంనగర్ సంపుటి : 01 సంచిక : 250 సోమవారం, సెప్టెంబర్ 28 2026, పేజీలు - 8 వెల : 2/- epaper.jordar.com

## బోధనా నాణ్యతను దెబ్బతీస్తున్న
# మినహాయింపులు!

- నెట్, స్లెట్ అర్హతలకు ప్రాధాన్యత ఇవ్వాలి.. నకిలీ పీహెచ్‌డీలపై కఠిన చర్యలు తీసుకోవాలి





**హైదరాబాద్ జోర్దార్ నిఘా విభాగం**
ఉన్నత విద్యలో బోధనా ప్రమాణాలు, పరిశోధన నాణ్యతను కాపాడేందుకు నియామక ప్రక్రియలో కఠినమైన నాణ్యతా ప్రమాణాలు అమలు చేయాలని తెలంగాణ క్వాలిఫైడ్ గవర్నమెంట్ డిగ్రీ లెక్చరర్స్ అసోసియేషన్ (క్యూజీడీఎల్ఏ) డిమాండ్ చేసింది. గతంలో మెహ్రోత్రా కమిటీ, రాధాకృష్ణన్ కమిటీ, కొఠారి కమిటీ నివేదికలతో పాటు జాతీయ విద్యా విధానం--2020 కూడా బోధన--అభ్యసన ప్రక్రియ, విద్యా మౌలిక సదుపాయాల్లో నాణ్యత పెంపునకు ప్రాధాన్యత ఇచ్చాయని సంఘం గుర్తుచేసింది. ఇందులో భాగంగా నెట్, స్లెట్ వంటి అర్హతలకు తగిన ప్రాధాన్యత ఉండాల్సిన అవసరం ఉందని పేర్కొంది. నెట్, స్లెట్ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించలేని కొందరు అభ్యర్థులు ఎం.ఫిల్, పీహెచ్‌డీ వంటి అర్హతల ఆధారంగా నెట్, స్లెట్ నుంచి మినహాయింపులు పొందేందుకు ప్రయత్నించడం వల్లే అసలు సమస్యలు మొదలయ్యాయని క్యూజీడీఎల్ఏ ఆరోపించింది. ఈ మినహాయింపుల విధానం కాలక్రమేణా వివాదాలు, గందరగోళానికి దారితీస్తోందని తెలిపింది. పరిశోధనా రంగంలో కొందరు మార్గదర్శకుల సహకారంతో నిబంధనలకు విరుద్ధంగా పీహెచ్‌డీలు పూర్తి చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయని, దీంతో 'ఘోస్ట్ రైటింగ్' వంటి విధానాలు ప్రోత్సహించబడుతున్నాయని పేర్కొంది. డిజిటల్ సాంకేతికత విస్తరించడంతో పరిశోధనా రంగంలో మార్పులు వచ్చినప్పటికీ, అదే సమయంలో కాపీ--పేస్ట్ సంస్కృతి పెరుగుతోందని సంఘం ఆందోళన వ్యక్తం చేసింది. ఇలాంటి విధానాలను ఘోస్ట్ రైటర్లు కూడా ఉపయోగిస్తున్నారని ఆరోపించింది. కొన్ని ప్రైవేట్, డీమ్డ్ విశ్వవిద్యాలయాల పేరుతో నాణ్యత లేని లేదా నకిలీ పీహెచ్‌డీ అర్హతలు పొందుతున్నారనే ఆరోపణలు ఉన్నాయని తెలిపింది. కొన్ని అక్రమ కేంద్రాలు యూజీ, పీజీ, పీహెచ్‌డీ తదితర విద్యార్హతల సర్టిఫికెట్లను వివిధ ధరలకు విక్రయిస్తున్నాయనే ఆరోపణలను కూడా సంఘం ప్రస్తావించింది. నకిలీ విద్యార్హతలు, సర్టిఫికెట్లను నియంత్రించేందుకు విశ్వవిద్యాలయాలు, కళాశాలల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ నియామకాలకు నెట్, స్లెట్‌కు ప్రాధాన్యతనిస్తూ యూజీసీ నిబంధనలు రూపొందించిందని క్యూజీడీఎల్ఏ పేర్కొంది. అయితే రాష్ట్ర ప్రభుత్వాలు, ఉన్నత విద్యాశాఖలు ఈ నిబంధనలను పూర్తిస్థాయిలో అమలు చేయడంలో విఫలమవుతున్నాయని ఆరోపించింది. దీని వల్ల నియామకాల్లో న్యాయపరమైన వివాదాలతో పాటు విద్యా ప్రమా ణాలపై ప్రశ్నలు తలెత్తుతున్నాయని తెలిపింది. ఇలాంటి పరిస్థితులతో అర్హత లేని అభ్యర్థులకు పీహెచ్‌డీ తదితర ఉన్నత విద్యా అవకాశాల్లో అనుచిత ప్రయోజనం లభించే అవకాశం ఉందని సంఘం పేర్కొంది. నకిలీ విద్యార్హతలకు ప్రోత్సాహం లభిస్తే, నిజాయితీగా పరిశోధనలు చేస్తున్న పరిశోధకులు నిరుత్సాహానికి గురై ఇతర రంగాలు లేదా విదేశాల వైపు వెళ్లే పరిస్థితి ఏర్పడి మెదడు వలసకు దారితీసే ప్రమాదం ఉందని తెలిపింది. చివరికి విద్యాసంస్థల్లో బోధన అభ్యసన నాణ్యత దెబ్బతినడంతో పాటు దేశంలోని ఉన్నత విద్యా ప్రమాణాలు క్షీణించే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేసింది. ప్రత్యక్ష నియామకాలు, విభాగీయ పదోన్నతి కమిటీల ద్వారా జరిగే పదోన్నతుల్లోనూ నిర్దిష్ట నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని క్యూజీడీఎల్ఏ డిమాండ్ చేసింది. అసిస్టెంట్ ప్రొఫెసర్ నియామకాల్లో నెట్, స్లెట్‌కు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని, పరిశోధనా నిబంధనలను పూర్తిగా పాటించి రాష్ట్ర లేదా కేంద్ర విశ్వవిద్యాలయాల నుంచి నిబంధనల ప్రకారం పొందిన నిజమైన పీహెచ్‌డీ అర్హతలను మాత్రమే పరిగణనలోకి తీసుకోవాలని కోరింది. నకిలీ పీహెచ్‌డీలు నిర్ధారణ అయితే సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. తెలంగాణలో డిగ్రీ లెక్చరర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకాలకు సంబంధించి టీఎస్‌పీఎస్సీ, కాలేజియేట్ ఎడ్యుకేషన్ కమిషనర్ కార్యాలయం సూచించిన విధానాలను అనుసరిస్తున్నప్పటికీ, ప్రస్తుత మార్గదర్శకాల్లోనే అవకతవకలకు అవకాశం ఉందని క్యూజీడీఎల్ఏ అభిప్రాయపడింది. నకిలీ పీహెచ్‌డీలు ప్రాధాన్యత పొందే అవకాశం ఉండగా, నిజాయితీగా పరిశోధనలు చేసిన అభ్యర్థులు నష్టపోయే ప్రమాదం ఉందని పేర్కొంది. నకిలీ అర్హతలపై గతంలో పలుమార్లు ప్రాతినిధ్యాలు సమర్పించినప్పటికీ సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోలేదని సంఘం ఆరోపించింది. దీనికి రాజకీయ ఒత్తిళ్లు, వివిధ సంఘాల ప్రభావం, ఆర్థిక ప్రయోజనాలు వంటి అంశాలు కారణమవుతున్నాయని ఆరోపించింది. డిగ్రీ లెక్చరర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ ప్రత్యక్ష నియామకాల్లో రాత పరీక్షకు 80 మార్కులు, ఇంటర్వ్యూకు 20 మార్కులు కేటాయించే విధానాన్ని ప్రధానంగా పరిగణించాలని క్యూజీడీఎల్ఏ డిమాండ్ చేసింది. యూజీ, పీజీ, పీహెచ్‌డీ వంటి విద్యార్హతలకు అదనపు వెయిటేజీ ఇచ్చే విధానాన్ని పునఃపరిశీలించాలని కోరింది. ఈ అర్హతల ప్రామాణికతపై ప్రశ్నలు తలెత్తుతున్న నేపథ్యంలో నియామకాల్లో పారదర్శకత, మెరిట్, పోటీ పరీక్షలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టం చేసింది. ఉన్నత విద్య పూర్తిగా వాణిజ్యపరమైన వ్యవస్థగా మారకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని సంఘం పేర్కొంది. విద్యా ప్రమాణాల పరిరక్షణ, నాణ్యమైన బోధన, నిజమైన పరిశోధన, పారదర్శక నియామకాలే ఉన్నత విద్యకు పునాదులుగా ఉండాలని కోరింది. తెలంగాణ ప్రభుత్వం, ముఖ్యంగా విద్యాశాఖ బాధ్యతలు నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి, ఈ అంశంపై తగిన చర్యలు తీసుకుని ఉన్నత విద్యా ప్రమాణాలను కాపాడాలని క్యూజీడీఎల్ఏ విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు క్యూజీడీఎల్ఏ రాష్ట్ర అధ్యక్షుడు డా. టి.ఎస్. ప్రవీణ్‌కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. బి. బాలయ్య ప్రకటన విడుదల చేశారు.

## వ్యవసాయ శాఖలో 'వాట్సాప్' టార్గెట్..
# రైతులు 50 మంది ఉండాల్సిందే!

- ఏఈవోలకు 50.. ఏవోలకు 20.. ఏడీఏలకు 10 మంది రైతుల లక్ష్యం..
- పంట సమస్యలకంటే ఛానల్ సభ్యులపైనే దృష్టి అంటూ విమర్శలు


Agriculture Department Telangana
Channel • 74K followers • ...
whatsapp.com
Follow the Agriculture Department Telangana channel on WhatsApp: https://whatsapp.com/channel/0029Vb61tsc59PwZEKYH3A0A 15:05
View channel
All DAOs and DNOs are requested to fix target of 50 farmers per AEO, 20 per AO, 10 per ADA in your district to enroll and instruct AOs and AEOs to enroll all NF farmers, CRPs and BRCs in our department what's app channel 15:08

**హైదరాబాద్ జోర్దార్ అగ్రికల్చర్ బ్యూరో చీఫ్**
రైతుల సమస్యలను పరిష్కరించాల్సిన వ్యవసాయ శాఖలో ఇప్పుడు వాట్సాప్ ఛానల్ సభ్యుల సంఖ్య పెంచేందుకు లక్ష్యాలు విధించారనే చర్చ జరుగుతోంది. వ్యవసాయ శాఖ తెలంగాణ వాట్సాప్ ఛానల్‌లో రైతులను చేర్పించేందుకు క్షేత్రస్థాయి అధికారులకు నిర్దిష్ట సంఖ్యలో టార్గెట్లు ఇచ్చినట్లు సమాచారం. ఇందులో భాగంగా ప్రతి వ్యవసాయ విస్తరణ అధికారి(ఏఈవో) 50 మంది రైతులను, వ్యవసాయ అధికారి(ఏవో) 20 మందిని, సహాయ వ్యవసాయ సంచాలకులు(ఏడీఏ) 10 మంది రైతులను ఛానల్‌లో చేర్పించాల్సి ఉందని తెలుస్తోంది. రైతులకు విత్తనాలు, ఎరువులు, సాగునీరు, పంటలకు గిట్టుబాటు ధర, పంటల సాగులో ఎదురయ్యే సమస్యల పరిష్కారం వంటి అంశాలపై అధికారులు దృష్టి పెట్టాల్సి ఉండగా.. రైతులను వాట్సాప్ ఛానల్‌లో చేర్పించడానికే లక్ష్యాలు పెట్టడం ఏమిటన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఒక్కో ఏఈవోకు 50 మంది రైతుల లక్ష్యం ఉండటంతో క్షేత్రస్థాయి సిబ్బందిపై అదనపు ఒత్తిడి పెరుగుతోందనే చర్చ జరుగుతోంది. రైతులు పంట సమస్యలతో అధికారులను సంప్రదించాల్సిన సమయంలో.. ముందుగా వారి మొబైల్ నంబర్లు తీసుకుని వాట్సాప్ ఛానల్‌లో చేర్పించాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. "రైతులను పొలాల్లో వెతకాలా.. లేక వాట్సాప్‌లో వెతకాలా?" అనే ప్రశ్నలు సిబ్బంది నుంచి వినిపిస్తున్నట్లు సమాచారం. గతంలోనూ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సామాజిక మాధ్యమ ఖాతాను అనుసరించాలంటూ ఆదేశాలు వచ్చినట్లు అధికార వర్గాల్లో చర్చ జరిగిన విషయం తెలిసిందే. దీంతో రైతు సమస్యల పరిష్కారం కంటే సామాజిక మాధ్యమాల్లో అనుచరులు, వాట్సాప్ ఛానల్‌లో సభ్యుల సంఖ్య పెంచడానికే అధికారులు ప్రాధాన్యం ఇస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పంట దిగుబడి ఎంత వచ్చింది.. రైతుకు గిట్టుబాటు ధర లభించిందా.. నాణ్యమైన విత్తనాలు, ఎరువులు సకాలంలో అందుతున్నాయా.. సాగునీటి సమస్యలు పరిష్కారమయ్యాయా అనే అంశాలకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన వ్యవసాయ శాఖలో వాట్సాప్ ఛానల్ సభ్యుల సంఖ్యే కొలమానంగా మారకూడదని రైతు వర్గాలు కోరుతున్నాయి. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం సమయంలో అప్పటి మంత్రి కేటీఆర్ సామాజిక మాధ్యమ ఖాతాను అనుసరించాలంటూ అధికారులకు మౌఖిక ఆదేశాలు వచ్చినట్లు అప్పట్లో చర్చ జరిగిన విషయాన్ని కొందరు గుర్తుచేస్తున్నారు. అధికారిక వ్యవసాయ సమాచారం, పంటల సాగు సూచనలు, వాతావరణ హెచ్చరికలు, ప్రభుత్వ పథకాల వివరాలను రైతులకు వేగంగా చేరవేయడానికి వాట్సాప్ ఛానల్ ఉపయోగపడొచ్చు. అయితే సమాచారం చేరవేయడం ఒకటైతే, క్షేత్రస్థాయి అధికారులకు నిర్దిష్ట సంఖ్యలో రైతులను చేర్పించే టార్గెట్లు విధించడం మరో అంశమని రైతులు పేర్కొంటున్నారు. రైతు సంక్షేమం, పంటల దిగుబడి, మార్కెట్ సమస్యలు, విత్తనాలు--ఎరువుల లభ్యత వంటి అసలు సమస్యల పరిష్కారానికే వ్యవసాయ శాఖ మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని వారు కోరుతున్నారు.

## ఫ్లెక్సీలకు రూ.28.35 కోట్లు..
# క్షేత్రస్థాయిలో కనిపించని ఆనవాళ్లు?

- 8.10 లక్షల ఫ్లెక్సీల ఏర్పాటుకు నిధులు.. గ్రామాల్లో అమలుపై ప్రశ్నలు
- బిల్లులు, చెల్లింపులు, యూసీలపై స్పష్టత కరువు
- వ్యవహారం పై విజిలెన్స్ విచారణ జరపాలని రైతు సంఘాల డిమాండ్.
- భట్టి విక్రమార్క జర దేకో...




**హైదరాబాద్ జోర్దార్ నిఘా విభాగం**
రైతు రుణమాఫీ, రైతుభరోసా పథకాల లబ్ధిదారుల వివరాలను గ్రామస్థాయిలో ప్రజలకు తెలియజేసేందుకు చేపట్టిన ఫ్లెక్సీల కార్యక్రమంపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇందుకోసం వ్యవసాయశాఖ ద్వారా రూ.28.35 కోట్ల మేర నిధులు కేటాయించినట్లు సమాచారం. మొత్తం 8.10 లక్షల ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నప్పటికీ.. క్షేత్రస్థాయిలో వాటి అమలు ఎంతవరకు జరిగిందన్న దానిపై స్పష్టత కొరవడింది. అందుబాటులో ఉన్న వివరాల ప్రకారం ఒక్కో గ్రామానికి మూడు ఫ్లెక్సీల చొప్పున ఏర్పాటు చేయాలని, ఒక్కో ఫ్లెక్సీకి రూ.350 చొప్పున వ్యయం చేయాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. రైతు రుణమాఫీకి సంబంధించిన 24.76 లక్షల మంది లబ్ధిదారుల వివరాల కోసం సుమారు రూ.7.35 కోట్లు, రైతుభరోసా పొందిన 69.98 లక్షల మంది వివరాల కోసం సుమారు రూ.21 కోట్లు కేటాయించినట్లు పేర్కొంటున్నారు. ఇంత భారీగా నిధులు కేటాయించిన నేపథ్యంలో జిల్లాల వారీగా విడుదలైన మొత్తం, చేసిన ఖర్చు, ఏర్పాటు చేసిన ఫ్లెక్సీల సంఖ్య వంటి వివరాలు ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన అవసరం ఉంది. అయితే కొన్ని ప్రాంతాల్లో నిర్దేశించిన స్థాయిలో ఫ్లెక్సీలు ఏర్పాటు కాలేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. మరికొన్ని చోట్ల ఫ్లెక్సీలు ఏర్పాటు చేయకుండానే నిధులు ఖర్చు చేసినట్లు చూపించారన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. అయితే ఈ ఆరోపణలు అధికారికంగా నిర్ధారణ కాలేదు. వాస్తవ పరిస్థితి తేలాలంటే గ్రామాల వారీగా రికార్డులు, బిల్లులు, చెల్లింపులు, ఫ్లెక్సీల ఫొటోలు, అధికారుల ధ్రువీకరణలను పరిశీలించాల్సి ఉంటుంది. ఫ్లెక్సీలు ఏర్పాటు చేసినట్లు రికార్డుల్లో చూపించడమే కాకుండా.. అవి వాస్తవంగా ఆయా గ్రామాల్లో ఉన్నాయా? ఎక్కడ ఏర్పాటు చేశారు? ఎన్ని ఏర్పాటు చేశారు? ఎవరికి బిల్లులు చెల్లించారు? అనే అంశాలను పరిశీలించాల్సి ఉంది. బిల్లు, చెల్లింపు, భౌతికంగా జరిగిన పని.. ఈ మూడింటినీ సరిపోల్చితేనే నిధుల వినియోగంపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది. అదేవిధంగా నిధుల వినియోగానికి సంబంధించిన యుటిలైజేషన్ సర్టిఫికెట్లు సమర్పించారా? జిల్లా కార్యాలయాల నుంచి రాష్ట్రస్థాయి అధికారులకు ఎన్ని యూసీలు చేరాయి? ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయి? యూసీల్లో గ్రామాల వారీగా ఫ్లెక్సీల సంఖ్య, బిల్లులు, చెల్లింపుల వివరాలు ఉన్నాయా? అనే ప్రశ్నలకు కూడా సమాధానాలు రావాల్సి ఉంది. ఈ నేపథ్యంలో జిల్లాల వారీగా మంజూరు చేసిన నిధులు, విడుదల చేసిన మొత్తం, ఖర్చు చేసిన నిధులు, ఏర్పాటు చేసిన ఫ్లెక్సీల సంఖ్య, బిల్లులు, చెల్లింపులు, యూసీల స్థితి, మిగిలిన నిధుల వివరాలను ప్రభుత్వం బహిర్గతం చేయాలని రైతు సంఘాలు కోరుతున్నాయి. ఎంపిక చేసిన గ్రామాల్లో యాదృచ్ఛికంగా భౌతిక తనిఖీలు నిర్వహించి నివేదికను ప్రజలకు అందుబాటులో ఉంచడంతో పాటు.. నిధుల వినియోగంపై విజిలెన్స్ స్థాయి విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తున్నాయి. లబ్ధిదారుల వివరాలను ప్రజలకు తెలియజేయడమే లక్ష్యంగా చేపట్టిన కార్యక్రమంలో రూ.28.35 కోట్ల ప్రజాధనం వినియోగించినప్పుడు.. ఆ నిధులతో ఎన్ని ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారో ప్రజలకు తెలియాల్సిన అవ సరం ఉంది. 8.10 లక్షల ఫ్లెక్సీల లక్ష్యంలో వాస్తవంగా ఎన్ని ఏర్పాటు చేశారు? బిల్లులు, చెల్లింపులు, భౌతిక పనికి పొంతన ఉందా? యూసీలు పూర్తిగా సమర్పించారా? అన్న ప్రశ్నలకు అధికారిక సమాధానాలు రావాల్సి ఉంది.

## రాహుల్ ఆరోపణలను ప్రజలు
# అసహ్యించుకుంటున్నారు



**హైదరాబాద్, సెప్టెంబర్ 27:** ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌ను రాజీనామా చేయమనడం, రాజ్యాంగ సంస్థ అయిన ఎన్నికల సంఘం నిబద్ధతను ప్రశ్నించడాన్ని బట్టి చూస్తే రాహుల్ గాంధీ విచక్షణ కోల్పోయి మాట్లాడుతున్నట్లు అనిపిస్తోందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. రాహుల్ గాంధీని ప్రధానిని చేసేందుకు ఎన్నికల సంఘం పనిచేయదని గుర్తుంచుకోవాలన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిస్తే ఎన్నికల సంఘం సరిగా పనిచేస్తున్నట్లు.. కాంగ్రెస్ ఓటమిపాలైతే ఎన్నికల సంఘంలో అక్రమాలు జరుగుతున్నట్లా.. అని కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. ని, ప్రజాస్వామ్యాన్ని, ఎన్నికల సంఘాన్ని విమర్శించే హక్కు కాంగ్రెస్ పార్టీకి లేదని కిషన్ రెడ్డి తీవ్రంగా ఆరోపించారు. కాంగ్రెస్, రాహుల్ చేస్తోన్న ఆరోపణలను ప్రజలు అసహ్యించుకుంటున్నారని కిషన్‌రెడ్డి అన్నారు. ఈసీ అంశంలో కాంగ్రెస్‌కు

GENERAL NEWS జనరల్

సోమవారం,
సెప్టెంబర్ 28 2026

RNI NO.TGTEL/25/A5224
జోర్దార్
JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక
అవినీతి అంతం - మా పంతం



# కరీంనగర్ డీఈఓ కార్యాలయంలో సంచలనం

- 16 మంది ఉద్యోగులకు షోకాజ్ నోటీసులు
- మధ్యాహ్న భోజన విరామం పేరిట విధులకు దూరంగా ఉన్నారన్న ఆరోపణలు

**కరీంనగర్ జోర్దార్ నిఘా బృందం:**
కరీంనగర్ జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో ఉద్యోగుల హాజరు, విధుల నిర్వహణపై వివాదం నెలకొంది. విధులకు ఆలస్యంగా రావడం, మధ్యాహ్న భోజన విరామం అనంతరం సమయానికి కార్యాలయానికి హాజరు కాకపోవడంపై 16 మంది ఉద్యోగులకు షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు సమాచారం. ఈ పరిణామం కార్యాలయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. గత కొంతకాలంగా డీఈఓ కార్యాలయంలో ఉద్యోగుల హాజరు తీరుపై మీడియా ప్రతినిధులు దృష్టి సారించినట్లు తెలుస్తోంది. ఉదయం 10 గంటలకు విధులకు హాజరు కావాల్సిన ఉద్యోగులు ఆలస్యంగా వస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అలాగే మధ్యాహ్న భోజన విరామం పేరుతో కొందరు ఉద్యోగులు సుదీర్ఘ సమయం కార్యాలయానికి దూరంగా ఉంటున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.




**ఖాళీ కుర్చీలపై ఫొటోలు.. అధికారుల్లో కదలిక**
శనివారం మధ్యాహ్న భోజన విరామ సమయం ముగిసిన తర్వాత కూడా కార్యాలయంలో పలువురు ఉద్యోగులు విధులకు హాజరు కాలేదని ఆరోపణలు వచ్చాయి. ఈ సమయంలో ఓ మీడియా ప్రతినిధి కార్యాలయంలో ఖాళీగా ఉన్న కుర్చీలను ఫొటోలు తీసి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం. దీంతో అప్రమత్తమైన జిల్లా విద్యాశాఖ కార్యాలయ అధికారులు విధులకు ఆలస్యంగా వచ్చినట్లు పేర్కొంటున్న 16 మంది ఉద్యోగులకు షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు తెలుస్తోంది. ఉద్యోగుల నుంచి వివరణ కోరుతూ నోటీసులు ఇవ్వడం ప్రస్తుతం చర్చకు దారితీసింది.

**విధులకు డుమ్మాపై ఫిర్యాదు**
కార్యాలయానికి ఆలస్యంగా వస్తూ కొద్దిసేపు మాత్రమే విధులు నిర్వహించి బయట వ్యక్తిగత వ్యవహారాల్లో నిమగ్నమవుతున్నారనే ఆరోపణలు ఉన్న ఉద్యోగులపై చర్యలు తీసుకోవాలని సామాజిక కార్యకర్త రాధాకృష్ణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఇలాంటి వ్యవహారాలపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యత వహించాల్సిన వారిపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. అయితే 16 మంది ఉద్యోగులకు షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు వచ్చిన సమాచారంపై సంబంధిత విద్యాశాఖ అధికారులు అధికారికంగా స్పష్టత ఇవ్వాల్సి ఉంది. నోటీసుల్లో పేర్కొన్న కారణాలు, ఉద్యోగుల వివరణలు, తదుపరి శాఖాపరమైన చర్యలపై ఆసక్తి నెలకొంది.

# దక్షిణాఫ్రికాలో వరుస కాల్పులు.. 27 మంది దుర్మరణం




దక్షిణాఫ్రికాలో వరుస కాల్పుల ఘటనలు కలకలం రేపాయి. జోహన్నెస్‌బర్గ్, కేప్‌టౌన్ సమీపంలోని రెండు టౌన్‌షిప్‌లలో జరిగిన వేర్వేరు కాల్పుల్లో 27 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 26 మంది గాయపడ్డారు. జోహన్నెస్‌బర్గ్‌లోని గౌటెంగ్ ప్రావిన్సులో శనివారం రాత్రి ఓ టావెర్న్ వద్ద కాల్పులు జరిగాయి. పోలీసుల కథనం ప్రకారం.. పలువురు అనుమానితులు ఏకే-47 రైఫిళ్లు, పిస్టళ్లతో తొలుత బయటున్న వారిపై కాల్పులు జరిపి.. ఆ తర్వాత లోపలికి ప్రవేశించి కాల్పులు కొనసాగించినట్లు తెలుస్తోంది. ఈ ఘటనలో నలుగురు మహిళలు సహా మొత్తం 17 మంది మృతిచెందారు. సుమారు 15 మందికి గాయాలయ్యాయి. దాడి అనంతరం నిందితులు అక్కడి నుంచి పరారయ్యారు. అయితే.. ఈ ఘటనకు సంబంధించిన కారణాలు ఏమిటనేది ఇంకా తెలియరాలేదు.వరోవైపు.. కేప్‌టౌన్ సమీపంలోని లాండ్‌వేల్‌లో నేడు(ఆదివారం) తెల్లవారుజామున జరిగిన మరో కాల్పుల ఘటనలో 10 మంది అక్కడికక్కడే మృతిచెందారు. ఈ ఘటనలో సుమారు 11 మంది క్షతగాత్రులయ్యారు. ఈ ఘటనకు పాల్పడిన నిందితులెవరనే వివరాలేమీ తెలియరాలేదు. అయితే.. ఈ రెండు ఘటనలకు సంబంధించిన నిందితుల కోసం పోలీసులు ముమ్మర గాలింపు చర్యలు చేపట్టినట్టు తెలుస్తోంది

# బిహార్ జముయిలో బాలికపై వేధింపుల ఘటన.. ఎన్‌కౌంటర్‌లో నిందితుడికి గాయాలు

**బిహార్:** బిహార్‌లోని జముయిలో బాలికపై కొందరు దుండగులు వేధింపులకు పాల్పడిన సంగతి తెలిసిందే. ఈ ఘటనకు సంబంధించిన వీడియో వైరల్ అయింది. ఈ ఘటనలో కీలక నిందితుడు ఎన్‌కౌంటర్‌లో గాయపడ్డాడు. నందన్ యాదవ్ అనే ప్రధాన నిందితుడి కాలుపై పోలీసులు కాల్పులు జరపగా.. అతడు గాయపడ్డాడు. సెప్టెంబర్ 19న బిహార్‌లోని జముయిలో ఒక బాలుడు, బాలిక రాత్రి పూట కోచింగ్ నుంచి తిరిగి వస్తున్నారు.
అయితే, వీరిని కొందరు యువకులు అడ్డుకున్నారు. ఇద్దరిపై వేధింపులకు పాల్పడ్డారు. ముఖ్యంగా బాలికతో అసభ్యంగా ప్రవర్తించారు. లైంగిక దాడికి దిగారు. ఈ ఘటనలో బాలికపై దాడిని ఆ వ్యక్తి అడ్డుకునేందుకు ప్రయత్నించగా.. అతడిపై కూడా దాడి చేశారు. దీనికి సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది. ఈ ఘటనపై నెటిజన్ల నుంచి తీవ్ర విమర్శలు వ్యక్తమయ్యాయి. దీంతో పోలీసులు స్పందించారు. అయితే, బాధితుల నుంచి తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని స్థానిక పోలీసులు తెలిపారు. వీడియో వైరల్‌గా మారిన తర్వాత



నిందితులపై కేసు నమోదు చేశారు. ఈ కేసులో ఏడుగురిని నిందితులుగా గుర్తించారు. వీరిలో ముగ్గురిని అరెస్టు చేశారు. ఈ కేసు విచారణ కోసం పోలీసులు సిట్ (ప్రత్యేక విచారణ బృందం) ఏర్పాటు చేశారు.ఈ ఘటనకు పాల్పడిన వారిలో నందన్ యాదవ్ ప్రధాన నిందితుడిగా ఉన్నారు. ఘటన జరిగినప్పటి నుంచి అతడు పరారీలో ఉన్నాడు. అతడి కోసం పోలీసులు వెతుకుతుండగా ఒక చోట అతడు ఉన్నట్లు గుర్తించారు. వెంటనే అతడిని స్థానిక ఆస్పత్రికి తరలించి, చికిత్స అందిస్తున్నారు. నందన్ యాదవ్‌కు ఇతర అక్రమ వ్యాపారులు కూడా ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. మిగతా నిందితుల కోసం పోలీసులు గాలిస్తున్నారు.

# 'మాటల్లో చెప్పలేని దుఃఖాన్ని మోస్తున్నాం'- కరూర్ తొక్కిసలాట బాధితులకు విజయ్ నివాళి

**కరూర్ :** తమిళనాడులోని కరూర్ తొక్కిసలాటలో మరణించిన వారికి తమిళనాడు సి. జోసెఫ్ విజయ్ నివాళులు అర్పించారు. 2025 సెప్టెంబర్ 27న కరూర్ జిల్లాలో విజయ్ ప్రసంగించిన ర్యాలీ సందర్భంగా జరిగన ఘోర తొక్కిసలాట, తమిళనాడు ఇటీవల చరిత్రలో ఒక రాజకీయ సభలో జరిగిన అత్యంత ఘోరమైన భద్రతా విపత్తుల్లో ఒకటిగా నిలిచింది. ఆ విషాద ఘటన జరిగి ఒక సంవత్సరం పూర్తి కావడంతో విజయ్ ఎక్‌లో ఓ పోస్ట్ చేశారు.' 'నా హృదయంలో నిలిచి ఉన్న వారందరికీ నమస్కారం. గత ఏడాది ఇదే రోజు అంటే 2025 సెప్టెంబర్ 27వ తేదీ నా జీవితంలో, మా కరూర్ బంధువుల జీవితాల్లోనూ, అలాగే తమిళనాడులోని మా ఆత్మీయుల హృదయాలల్లోనూ మానని గాయంగా, చెరిగిపోని వేదనగా మిగిలిపోయిన ఒక విషాదకరమైన రోజు. మేము అంటే మేము, మా కరూర్ బంధువులు, అలాగే 'తమిళనాడు విక్టరీ అసోసియేషన్'కు



చెందిన ఆత్మీయులు, అందరం కలిసి మాటల్లో చెప్పలేని దుఃఖాన్ని మోస్తున్నాం. మన హృదయాల్లో నిలుపుకున్న ఆత్మీయులను కోల్పోయి శోకిస్తున్న మనకు, మనమే పరస్పరం ఓదార్పుగా, అండగా, ఆశ్రయంగా నిలుద్దాం. జ్ఞాపకాలుగా నిలిచిపోయిన ఆ ఆత్మీయులందరికీ హృదయపూర్వక నివాళులు.''- విజయ్, తమిళనాడు ముఖ్యమంత్రి ప్రభుత్వ ఉద్యోగాలపై సుప్రీంకోర్టు స్టేమరోవైపు, కరూర్ తొక్కిస లాటలో మరణించిన వారి కుటుంబా లకు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించాలన్న తమిళనాడు ప్రభుత్వ నిర్ణయానికి సంబంధించిన కేసులో సుప్రీంకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. ఆగస్టు నెల ప్రారంభంలో మద్రాస్ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై సుప్రీంకోర్టు స్టే విధించింది. హైకోర్టు తీర్పును సవాలు చేస్తూ తమిళనాడు ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై కూడా సుప్రీంకోర్టు నోటీసు జారీ చేసింది. జస్టిస్ జెబీ పర్దివాలా, జస్టిస్ కె. వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం ఆ అంశాన్ని పరిశీలించింది.ఉపాధి కల్పించకుండా ఎందుకు?ొక్కిసలాట ఒక దురదృష్టకర ఘటన అని, ఇందులో పలువురు ప్రాణాలు కోల్పోయారని ధర్మాసనం పేర్కొంది. ఈ ఘటనతో ప్రభావితమైన కుటుంబాలకు సహాయంగా ఉపాధి కల్పించకుండా ప్రభుత్వాన్ని ఎందుకు నిరోధించాలని ప్రశ్నించింది. మరణించిన వ్యక్తి కుటుంబానికి ఏకైక సంపాదనాపరుడిగా ఉన్న సందర్భంలో, బాధిత కుటుంబంలోని ఒకరికి ప్రభుత్వం ఉపాధి కల్పించకుండా ఎందుకు నిరోధించాలని ధర్మాసనం ప్రశ్నించింది. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం సహాయం అందించే అంశాన్ని కూడా ధర్మాసనం ప్రస్తావించింది.హైకోర్టు ఏం చెప్పిందంటే?మద్రాస్ హైకోర్టు మదురై బెంచ్ జులై 27న బాధిత కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించేందుకు సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వులను రద్దు చేసింది. ప్రభుత్వ శాఖల్లో ఇప్పటికే పెద్ద సంఖ్యలో ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న వారు ఉన్నారని హైకోర్టు పేర్కొంది. రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 14, 16 కింద ఉన్న హామీలకు ఈ నిర్ణయం విరుద్ధంగా ఉంని హైకోర్టు అభిప్రాయపడింది.

# హెచ్-1బీ వీసా విధానంలో భారీ మార్పులు- 365 రోజుల్లో అంతా మారిపోవచ్చంటున్న ట్రంప్ సర్కార్

**అమెరికా:** అమెరికాలో ఉద్యోగాలు చేస్తున్న విదేశీయులకు కీలకమైన హెచ్-1బీ వీసా విధానంలో రానున్న రోజుల్లో భారీ మార్పులు చోటుచేసుకునే అవకాశం కనిపిస్తోంది. ఇప్పటికే ఆ వీసాలపై ట్రంప్ ప్రభుత్వం కఠిన చర్యలు మొదలుపెట్టింది. విదేశీ కార్మికుల నియామకాల్లో మోసం, నిబంధనల ఉల్లంఘన, ఉద్యోగుల దోపిడీ వంటి అంశాలపై దర్యాప్తు వేగం పెంచింది. ఈ నేపథ్యంలో మరో 365 రోజుల్లో విదేశీ కార్మికుల వీసా కార్యక్రమం ఇప్పుడున్న విధంగా ఉండకపోవచ్చని అమెరికా కార్మికశాఖ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆంటోనీ డీఎస్పోసిటో వ్యాఖ్యానించారు. అమెరికా యూ ట్యూబర్ బెన్నీ జాన్సన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో డీఎస్పోసిటో ఈ వ్యాఖ్యలు చేశారు. విదేశీ కార్మికుల వీసా వ్యవస్థలో జరుగుతున్న అక్రమాలపై ప్రభుత్వం ఆధారాలు సేకరిస్తోందని తెలిపారు. ఇది




కేవలం పత్రాల పరిశీలనకు సంబంధించిన విషయం కాదని, వాస్తవంగా జరుగుతున్న వ్యవహారాలపై దర్యాప్తు చేస్తున్నా మని చెప్పారు. ప్రజలకు ఈ వ్యవస్థలో ఏం జరుగుతోందో స్పష్టంగా తెలియజేసేలా ఆధారాలను సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు. 365 రోజుల్లో మార్పులు?ఇప్పటి నుంచి 365 రోజుల్లో విదేశీ కార్మికుల వీసా కార్యక్రమం పూర్తిగా భిన్నంగా కనిపించవచ్చని డీఎస్పోసిటో పేర్కొన్నారు. అయితే హెచ్-1బీ కార్యక్రమాన్ని పూర్తిగా రద్దు చేస్తామని ఆయన ప్రకటించలేదు. దర్యాప్తులు, కంపెనీలపై చర్యలు, విధానపర మైన మార్పులు రానున్న రోజుల్లో మరింత పెరిగే అవకాశం ఉందనే సంకేతాలు మాత్రం ఇచ్చారు. హెచ్-1బీ వీసా వ్యవస్థలో మోసాలకు పాల్పడుతున్నారని అనుమానిస్తున్న సంస్థలు, విధానాలపై చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. అవసరమైన ఆధారాలను సేకరించి తదుపరి చర్యలకు వెళ్లేలా దర్యాప్తు కొనసాగుతోందని డీఎస్పోసిటో తెలిపారుడజన్ల కొద్దీ సమన్లు-సెర్చ్ వారెంట్లుఅమెరికా కార్మికశాఖలోని ఆఫీస్ ఆఫ్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఇప్పటికే దేశవ్యాప్తంగా దర్యాప్తు చేపట్టింది. విదేశీ కార్మికుల వీసా కార్యక్రమాల్లో మోసం, ఉద్యోగుల దోపిడీ, మానవ అక్రమ రవాణా వంటి ఆరోపణలను పరిశీలిస్తోంది. ఈ దర్యాప్తులో భాగంగా డజన్ల కొద్దీ సమన్లు జారీ చేసినట్లు కార్మికశాఖ గతంలో వెల్లడించింది. కొన్ని చోట్ల సెర్చ్ వారెంట్లతో తనిఖీలు కూడా చేపట్టింది. దర్యాప్తు పూర్తయ్యే వరకు కొన్ని కంపెనీలకు సంబంధించిన వీసా దరఖాస్తులపై కూడా చర్యలు తీసుకుంది. కాగ్నిజెంట్, క్లౌడ్‌ఎరా వంటి కంపెనీలకు సంబంధించిన వీసా దరఖాస్తులను క్రిమినల్ దర్యాప్తు పెండింగ్‌లో ఉన్న నేపథ్యంలో సస్పెండ్ చేసినట్లు కార్మికశాఖ తెలిపింది. విదేశీ కార్మికుల వీసా కార్యక్రమాన్ని దుర్వినియోగం చేస్తున్నట్లు అనుమానం ఉన్న సంస్థలపై దర్యాప్తు కొనసాగుతుందని డీఎస్పోసిటో స్పష్టం చేశారు.

# హర్మూజ్ జలసంధిలో మళ్లి ఉద్రిక్తతలు.. గ్యాస్ ట్యాంకర్‌పై దాడి..!

ప్రపంచ వాణిజ్యానికి అత్యంత కీలకమైన హర్మూజ్ జలసంధి లో మరోసారి ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ మార్గం గుండా ప్రయాణిస్తున్న ఒక ఎల్‌పీజీ ట్యాంకర్ పై గుర్తుతెలియని వస్తువులతో దాడి జరిగింది. ఈ ఘటనలో ట్యాంకర్‌ను కొన్ని శిథిలాలు తాకినట్లు యునైటెడ్ కింగ్‌డమ్ మారిటైమ్ ట్రేడ్ ఆపరేషన్స్ వెల్లడించింది. సోమవారం జరిగిన ఈ సంఘటనకు సంబంధించి ట్యాంకర్ మాస్టర్ ( నుంచి సమాచారం కొంత ఆలస్యంగా అందింది.అయితే ఈ దాడిలో సిబ్బందికి ఎలాంటి ప్రాణహాని జరగలేదని పర్యావరణానికి కూడా ఎటువంటి నష్టం వాటిల్లలేదని యూకేఎంటీవో స్పష్టంచేసింది. ప్రస్తుతం ఆ ట్యాంకర్ సురక్షితంగా తన ప్రయాణాన్ని కొనసాగిస్తూ తదుపరి పోర్టుకు చేరుకుంటోందని అధికారులు తెలిపారు. అదేరోజున మరో ట్యాంకర్‌పై కూడా ఇటువంటి దాడి జరిగినట్లు యూకేఎంటీవో పేర్కొన్నది. ఆ ఘటనలో ఇద్దరు సిబ్బందికి స్వల్ప గాయాలయ్యాయి.యితే ఆ నౌకకు ఎటువంటి తీవ్రనష్టం జరగలేదని, అది తన ప్రయాణాన్ని యథావిధిగా కొనసాగిస్తోందని అధికారులు వెల్లడించారు. వరుస దాడుల నేపథ్యంలో హర్మూజ్ జలసంధి గుండా ప్రయాణించే నౌకలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని యూకేఎంటీవో సూచించింది. ఏవైనా అనుమానాస్పద కార్యకలాపాలు గమనిస్తే వెంటనే సమాచారం అందించాలని కోరింది.



# తీవ్ర రూపం దాల్చిన పంజాబ్ ఎల్‌పీయూ విద్యార్థుల నిరసనలు

**పంజాబ్:** పంజాబ్‌లోని లవ్లీ ప్రొఫెషనల్ యూనివర్సిటీలో విద్యార్థుల నిరసనలు తీవ్ర రూపం దాల్చాయి. ఆ యూనివర్సిటీలో ఓ విద్యార్థినిపై సామూహిక అత్యాచారం జరిగిందని, ఆపై ఆమె ఆత్మహత్య చేసుకుందన్న వదంతులు వ్యాపించగా.. విద్యార్థులు నిరసన చేపట్టిన విషయం తెలిసిందే. ఈ ఆందోళనల్లో భాగంగా ఆదివారం ఉదయం క్యాంపస్‌లో ఉన్న భారత వైమానిక దళానికి చెందిన మిగ్-23యూఎమ్‌పైకి ఓ విద్యార్థి ఎక్కారు. మరో పదిమంది విద్యార్థులు మిలిటరీ ట్యాంక్‌పైకి ఎక్కి నిరసన తెలియజేశారు.క్యాంపస్‌లో నినాదాలు చేస్తూ విద్యార్థులు ఆందోళనలు నిర్వహించారు. కొందరు కిటికీలు, ఇతర సామగ్రిని ధ్వంసం చేశారు. అక్కడక్కడ యూనివర్సిటీ భవనాలకు నిప్పంటించారు. అలాగే వారు సమీపంలో ఉన్న జలంధర్-ఫగ్వారా నేషనల్ హైవేను దిగ్బంధించి రాకపోకలకు అంతరాయం కలిగించారు.వ్షషనల్ యూనివర్సిటీలో ఓ విద్యార్థినిపై సామూహిక అత్యాచారం జరిగిందని, దీంతో ఆమె ఆత్మహత్య చేసుకుందని శనివారం రాత్రి సోషల్ మీడియాలో వదంతులు వ్యాపించాయి. దీంతో విద్యార్థులు నిరసనకు దిగారు. సెప్టెంబర్ 24న యూనివర్సిటీ హాస్టల్లో ఉన్న ఓ యువతిపై కొందరు దారుణానికి ఒడిగట్టారని వారు ఆరోపిస్తున్నారు. అయితే దీనిపై పోలీసులు ప్రాథమికంగా ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. అయితే యూనివర్సిటీ యాజమాన్యం మాత్రం వదంతులను

# 12 రాజ్యసభ స్థానాలకు ఎన్నికల షెడ్యూల్ విడుదల

**ఢిల్లీ:** రాజ్యసభలో ఖాళీ కానున్న 12 స్థానాలకు ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. ఇందులో ఉత్తరప్రదేశ్‌లో 10, ఉత్తరాఖండ్‌లో ఒక రాజ్యసభ స్థానానికి ద్వైవార్షిక ఎన్నికలు జరగనున్నాయి. పశ్చిమ బెంగాల్‌లో ఖాళీ అయిన మరో స్థానానికి ఉపఎన్నిక నిర్వహించనున్నారు. పశ్చిమ బెంగాల్‌లోని రాజ్యసభ స్థానం రుక్మిణి మల్లిక్ రాజీనామాతో 2026 జులై 16న ఖాళీ అయింది. ఈ స్థానానికీ ఇదే షెడ్యూల్ ప్రకారం ఉపఎన్నిక జరగనుంది.ఎన్నికల షెడ్యూల్ ఇదే.. ఎన్నికలకు సంబంధించిన నోటిఫికేషన్‌ను సెప్టెంబర్ 29న విడుదల చేయనున్నారు. నామినేషన్ల దాఖలుకు అక్టోబర్ 6 చివరి తేదీగా ఈసీ నిర్ణయించింది. అక్టోబర్ 7న నామినేషన్ల పరిశీలన చేపట్టనున్నారు. అభ్యర్థిత్వాలను ఉపసంహరించుకునేందుకు అక్టోబర్ 9 వరకు గడువు ఇచ్చారు. అక్టోబర్ 16న ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు




పోలింగ్ నిర్వహించనున్నారు. అదే రోజు సాయంత్రం 5 గంటలకు ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. మొత్తం ఎన్నికల ప్రక్రియను అక్టోబర్ 19లోపు పూర్తి చేయాలని ఈసీ నిర్ణయించింది.బ్యాలెట్‌పై ప్రత్యేక నిబంధన..రాజ్యసభ ఎన్నికల్లో బ్యాలెట్‌పై ప్రాధాన్యం గుర్తులను నమోదు చేసేందుకు రిటర్నింగ్ అధికారి అందించే నిర్దిష్ట వైలెట్ రంగు స్కెచ్ పెన్‌ను మాత్రమే ఉపయోగించాలని ఈసీ స్పష్టం చేసింది. ఇతర పెన్నులతో గుర్తులు వేయకూడదని పేర్కొంది. ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరిగేలా పరిశీలకులను నియమించి, మొత్తం ప్రక్రియను పర్యవేక్షించనున్నట్లు తెలిపింది.ముగియనున్న పలువురు నేతల పదవీకాలం..నవంబర్ 25తో కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరి సహా పలువురు రాజ్యసభ సభ్యుల పదవీకాలం ముగియనుంది. వీరిలో ఉత్తర ప్రదేశ్ నుంచి బీజేపీ నాయకులు అరుణ్ సింగ్, గీతా షాక్య, నీరజ్ శేఖర్, బ్రిజ్‌లాల్, బీఎల్ వర్మ, సీమా ద్వివేది, సమాజ్‌వాదీ పార్టీ నాయకుడు రామ్ గోపాల్ యాదవ్, బీఎస్పీకి చెందిన రామ్జీ గౌతమ్ ఉన్నారు.

# జనగామ కలెక్టరేట్ ముట్టడికి కాంగ్రెస్ పిలుపు



**జనగామ, జోర్దార్ ప్రతినిధి:**ఓట్ల చోరీ వ్యవహారంపై ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 28న జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన, ముట్టడి కార్యక్రమం నిర్వహించనున్నట్లు పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి తెలిపారు. ఏఐసీసీ పిలుపు మేరకు ఉదయం 10 గంటలకు జరిగే ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని వారు పిలుపు నిచ్చారు.

# మృతుడి కుటుంబానికి మిత్ర బృందం ఆర్థిక భరోసా



- **మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన ఈటల**

**జమ్మికుంట జోర్దార్ ప్రతినిధి:**ఇటీవల మృతి చెందిన మండలంలోని శ్రీరాములపల్లి గ్రామానికి చెందిన ఎర్రబాటి సురేందర్ (49) కుటుంబానికి మాజీ మంత్రి, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు. గతంలో తన వద్ద డ్రైవర్‌గా పని చేసిన సురేందర్ అకాల మరణం పట్ల ఈటల రాజేందర్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. సమయాభావం వల్ల సురేందర్ కుటుంబాన్ని నేరుగా పరామర్శించలేకపోయానని విచారం వ్యక్తం చేశారు. కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఈటల వ్యక్తిగత సహాయకుడు ఎదులాపురం నరేందర్, మాజీ సర్పంచ్ తిప్పరవేణి మొగిలి, ఉపసర్పంచ్ ఇంగిలే లక్ష్మయ్య, ఇంగిలే రమేష్, గారంపల్లి శ్రీనివాస్, అంతడుపుల సారయ్య, చిలుక వీరస్వామి, ఇంగిలే సురేష్, సానవేన శ్రీనివాస్, కొత్త శ్రీనివాస్, మేకల రామస్వామి, గారంపల్లి మురళి, లక్ష్మయ్య, సుమన్, అనిల్, ఎర బాటి రమేష్ సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

సురేందర్ మిత్రుల ఔదార్యం...

శ్రీరాములపల్లి గ్రామానికి చెందిన ఎరబాటి సురేందర్ అకాల మరణంతో ఆయన కుటుంబానికి మిత్రులు అండగా నిలిచారు. గ్రామానికి చెందిన సురేందర్ మిత్రబృందం కలిసి రూ.46 వేల ఆర్థిక సాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా సురేందర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబానికి తమవంతు సహకారం అందించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.

# అందరినీ అలరించిన చరణకృతి విద్యార్థుల కూచిపూడి నృత్య ప్రదర్శన





**హనుమకొండ జోర్దార్ ప్రతినిధి:**సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పించే ఉద్దేశంతో నిర్వహించిన సమావేశంలో చరణకృతి ఆర్ట్స్ అకాడమీ, వరంగల్, విద్యార్థులు కూచిపూడి నృత్య ప్రదర్శనతో ఆకట్టుకున్నారు.

గురువు చందన అప్పం ఆధ్వర్యంలో శిక్షణ పొందుతున్న విద్యార్థులు కే త్రిషిక, వి అక్షర, బి శన్విక, బి అశ్విక, ఎమ్ అన్విత సంప్రదాయ కూచిపూడి నృత్యాన్ని ప్రదర్శించి సభికుల ప్రశంసలు అందుకున్నారు. విద్యార్థుల నృత్య ప్రదర్శనను ఆర్‌టీఐ కమిషనర్ శ్రీ పి.వి. శ్రీనివాసరావు ప్రత్యేకంగా అభినందించారు.

ఏపీజే అబ్దుల్ కలాం ఫౌండేషన్, స్పందన ఫౌండేషన్ , ఆనంద లహరి సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వాహకులు ఆనంద్ దేవునూరి, కళారత్న మల్లం రమేష్ , మాడూరి శ్రీనివాస రావు, నేరెళ్ల రాధా కృష్ణ, ఏ అంజన్ కుమార్ గార్లచే ఈ కార్యక్రమం నిర్వహించబడింది. హనుమకొండ బాలసముద్రంలోని ప్రెస్ క్లబ్లో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థుల కూచిపూడి ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

# ఆర్యభట్ట హైస్కూల్ విద్యార్థుల ఘనత

- **ప్రతిష్ఠాత్మక 'ఏ.ఎం టి.ఐ' జాతీయ స్థాయి గణిత ఒలింపియాడ్‌కు ఎంపిక**



**(హనుమకొండ జోర్దార్ ప్రతినిధి)**హనుమకొండ కేఎల్ఎన్ రెడ్డి కాలనీలోని ఆర్యభట్ట ఉన్నత పాఠశాల విద్యార్థులు గణిత రంగంలో జాతీయ స్థాయిలో తమ ప్రతిభను చాటుతూ విశేష గుర్తింపు సాధించారు. దేశవ్యాప్తంగా ఎంతో ప్రతిష్ఠాత్మకంగా భావించే “అసోసియేషన్ ఆఫ్ మ్యాథమెటిక్స్ టీచర్స్ ఆఫ్ ఇండియా” నిర్వహించిన జాతీయ స్థాయి గణిత ఒలింపియాడ్ పోటీల్లో ఈ పాఠశాలకు చెందిన విద్యార్థులు పోగు కుశల్ చంద్ర మరియు భరత స్పృహాస్ చంద్ర అద్భుతమైన ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి తుది పరీక్షకు అర్హత సాధించారు.

దేశవ్యాప్తంగా వేలాది మంది ప్రతిభావంతులైన విద్యార్థులు పాల్గొన్న ఈ ఒలింపియాడ్ పోటీలలో కుశల్ చంద్ర, స్పృహాస్ చంద్ర తమ సృజనాత్మక ఆలోచనా విధానం, సమస్యల పరిష్కార నైపుణ్యాలతో అత్యుత్తమ ప్రతిభను కనబరిచారు. గణితంలో క్లిష్టమైన ప్రశ్నలను సైతం తార్కిక ఆలోచనతో సులువుగా సాధిస్తూ జాతీయ స్థాయి రౌండ్‌కు ఎంపికై పాఠశాలకే కాకుండా మన ప్రాంతానికి గర్వకారణంగా నిలిచారు. పాఠశాల కరస్పాండెంట్ నరేష్ చంద్ర భరత్ శిక్షణలో వీరు పరీక్షకు హాజరు అయ్యారు.

ఈ ఘనత సాధించిన విద్యార్థులను ఆర్యభట్ట హైస్కూల్ కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ లు నరేష్ చంద్ర భరత్ , వీణ మరియు ఉపాధ్యాయులు ఘనంగా అభినందించారు.

ఈ సందర్భంగా పాఠశాల ప్రతినిధులు మాట్లాడుతూ “మన పాఠశాలకు చెందిన కుశల్ చంద్ర, స్పృహాస్ చంద్ర ప్రతిష్ఠాత్మక ఏ.ఎం టి.ఐ జాతీయ స్థాయి గణిత ఒలింపియాడ్‌కు ఎంపికవ్వడం ఎంతో ఆనందాన్ని, గర్వాన్ని కలిగిస్తోంది. విద్యార్థుల నిరంతర శ్రమ, గణితంపై ఉన్న ప్రత్యేక శ్రద్ధ మరియు ఉపాధ్యాయుల సరైన మార్గదర్శకత్వమే ఈ విజయానికి కారణం.

త్వరలో జరగబోయే జాతీయ స్థాయి తుది పరీక్షలో కూడా వీరు ఘన విజయం సాధించి మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తున్నాం.”

చిన్నతనం నుంచే గణితం పట్ల తీవ్ర ఆసక్తి కనబరుస్తున్న ఈ ఇద్దరు విద్యార్థులు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికవ్వడం పట్ల తోటి విద్యార్థులు, తల్లిదండ్రులు, బోధనా సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

తుది పరీక్ష లోనూ వీరు జాతీయ స్థాయిలో విజేతలుగా నిలవాలని అందరూ కోరుకుంటూ శుభాకాంక్షలు తెలియజేశారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించిన హుజురాబాద్ పద్మశాలి సంఘం నాయకులు








**హుజురాబాద్ జోర్దార్ ప్రతినిధి:** కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి హుజురాబాద్ పద్మశాలి సంఘం నాయకుల ఆధ్వర్యంలో ఈరోజు పట్టణంలోని హనుమకొండ రోడ్డులో గల కొండా లక్ష్మణ్ బాపూజీ చౌరస్తాలో ఘనంగా నిర్వహించినారు ఈ సందర్భంగా పద్మశాలి సంగం నాయకుడు చందుపట్ల జనార్ధన్ మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడు తెలంగాణ ఆత్మ గౌరవం ప్రతీక తెలంగాణ ఉద్యమ పితామహుడు కొండా లక్ష్మణ్ బాపూజీ పద్మశాలి ముద్దుబిడ్డగా జన్మించడం పద్మశాలి కుల బాంధవులందరికీ గర్వకారణం అని పేర్కొన్నారు సామాన్య కుటుంబంలో జన్మించి అసమాన్యునిగా ఎదిగినటువంటి కొండా లక్ష్మణ్ బాపూజీ సామాన్యులకు న్యాయం చేయాలనే ఆశయంతో న్యాయవాద వృత్తిని చేపట్టి నిజాం నిరంకుశ రజాకర్ల పాలన వ్యతిరేక ఉద్యమంలో స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్నటువంటి ఉద్యమకారులకు న్యాయపరంగా అండగా నిలిచిన మహానుభావుడు తెలంగాణ ప్రజలందరికీ ఆదర్శ పురుషుడని అభిప్రాయపడినారు చేనేత సహకార రంగాలకు తగినటువంటి న్యాయము అందుట కొరకై చేనేత సహకార ఉద్యమాన్ని నడిపి చేయూతనందించినటువంటి కొండా లక్ష్మణ్ బాపూజీ మనందరికీ గర్వకారణమని తెలియజేసినారు 1969 వ సంవత్సరం తొలి దశ తెలంగాణ ఉద్యమంలో ప్రధాన భూమికను పోషించడమే కాకుండా ప్రత్యేక తెలంగాణ కొరకు తన మంత్రి పదవిని త్యాగము చేసిన త్యాగమూర్తి కొండా లక్ష్మణ్ బాపూజీ పద్మశాలి బిడ్డగా జన్మించడం మన అందరి అదృష్టం అన్నారు తెలంగాణ మలిదశ ఉద్యమంలో 97వ సంవత్సరంలో కురువృద్ధుడైనప్పటికీ లెక్క చేయకుండా తెలంగాణ సహకారం కొరకు ఆమరణ దీక్ష నిర్వహించిన కొండా లక్ష్మణ్ బాపూజీ మన అందరి గుండెలలో అమరుడుగా ఎల్లప్పుడూ నిలుస్తాడని అతని ఆశయాలను ఆదర్శంగా తీసుకొని పద్మశాలి బిడ్డలందరూ ముందుకు సాగాలని ఆకాంక్షించినారు.

ఈ కార్యక్రమంలో వేముల యాదగిరి, విడప రాజు, మంద రమేష్, చందుపట్ల జనార్ధన్, చిలుక మారి శ్రీనివాస్, సబ్బని రాజేందర్, కుడికాల సంగెం భాస్కర్ ,కొండా గణేష్ ,మండల యాదగిరి ,జర్నలిస్ట్ కుడికాల సాయి, ఇప్పనపల్లి చంద్రశేఖర్, ఆడెపు సూర్యం ,తౌటం శ్రీహరి, మండల సేకరయ్య ,గంజి జయవర్ధన్, సంగం భాస్కర్, సంగం ఐలయ్య, సంగం శ్రీనివాస్, చిక్స్ సంఘం శ్రీనివాస్ ,మెడికల్ కడవెరుగు సత్యం, గాజుల చారుదత్తు, గాలి సమ్మయ్య, పద్మశాలి కుల బాంధవులు పాల్గొని విజయవంతం చేశారు.

# వయస్సుతో సంబంధం లేకుండా విద్యతోనే వెలుగు



- **ఉల్లాస్ పరీక్షపై అవగాహన కార్యక్రమం**
- **సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు**

**రామగిరి జోర్దార్ ప్రతినిధి:**ఉల్లాస్ అనేది కేంద్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన పథకమని రత్నాపూర్ సర్పంచ్ పల్లె ప్రతిమా పివి రావు అన్నారు. రామగిరి మండలం రత్నాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఉల్లాస్ పరీక్ష నిర్వహించారు. 15 ఏళ్లు పైబడిన వారు తమకు నచ్చిన విషయాలలో చదువు కొనసాగించడానికి, విభిన్న రంగాలలో నైపుణ్యాలను పెంపొందించకోవడానికి అవకాశం కల్పిస్తుంది. వయసు కాదు.. చదువు ముఖ్యమన్నారు. ఉల్లాస్ ద్వారా లభించే ప్రయోజనాలు చేకూరుతాయి. విద్యా అభ్యాసానికి రెండో అవకాశం. వృత్త నైపుణ్యాల అభివృద్ధి,ఉద్యోగ, స్వయం ఉపాధి అవకాశాలు కలిపిస్తారు.సామాజక, ఆర్థిక అభివృద్ధి,స్వయం సమృద్ధి సాధన జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో సిఏ కలికోట అపర్ణ తదితరులు పాల్గొన్నారు.

RNI NO.TGTEL/25/A5224
జోర్దార్
JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక
అవినీతి అంతం - మా పంతం


# విప్లవాగ్ని భగత్‌సింగ్



ఉరికంబాన్ని ఉయ్యాలగా చేసుకున్నవాడు...
మృత్యువును చిరునవ్వుతో ముద్దాడినవాడు...
బానిస సంకెళ్లను తెంచడానికి తన ప్రాణాన్నే అగ్నిహోమం చేసినవాడు...

భగత్‌సింగ్! నీవు ఒక పేరు కాదు...పరాయి పాలనపై ఎగసిపడిన విప్లవ జ్వాలవు!

తుపాకీ గుళ్లకు గుండెను చూపి, ఉరికంబానికి చిరునవ్వును కానుకగా ఇచ్చి,
"ఇంక్విలాబ్ జిందాబాద్!" అంటూ యువతరంలో విప్లవాగ్ని రగిలించిన అమరజ్యోతివి నీవు!

నీ మరణం మరణం కాదు... స్వాతంత్ర్య సమరానికి శంఖారావం!
నీ రక్తం రక్తం కాదు... భారతమాత నుదుట దిద్దిన వీరత్వపు అరుణ సిందూరం!

నీవు నేలకొరిగావు... నీ ఆశయం ఆకాశమంత ఎదిగింది!
నీ గొంతు మూగబోయింది...
నీ నినాదం తరతరాలకు వినిపిస్తూనే ఉంది!

ఓ విప్లవ కిశోరమా! నీ త్యాగం యువతకు స్ఫూర్తి...
నీ ధైర్యం దేశభక్తికి నిర్వచనం...
నీ జీవితం చరిత్రకు చెరగని సంతకం!

నీవు రగిలించిన విప్లవాగ్ని నేటి యువత గుండెల్లో నిత్యం జ్వలిస్తూనే ఉండాలి!

భగత్‌సింగ్ అమర్ రహే! ఇంక్విలాబ్ జిందాబాద్!
అమరవీరుడు భగత్‌సింగ్‌కు అరుణారుణ వందనాలు!



దేశిని శ్రీధర్ గౌడ్
ప్రిన్సిపల్, ఎస్ ఆర్ జూనియర్ కళాశాల
(హనుమకొండ)

# ఆదిలాబాద్ జిల్లాలో సోయా రైతుల కష్టాలు

**ఆదిలాబాద్,జోర్దార్ ప్రతినిధి:**ఆదిలాబాద్ జిల్లాలో సోయా రైతులు ఆందోళనలో ఉన్నారు. ఈ ఏడాది జిల్లాలో 63,000 ఎకరాలకు పైగా సోయా సాగు చేశారు. అయితే సకాలంలో వర్షాలు కురవకపోవడంతో సోయా ఖాతా ఆశించిన స్థాయిలో అభివృద్ధి చెందలేదు. దీంతో దిగుబడిపై తీవ్ర ప్రభావం పడుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాభావ పరిస్థితులతో చీడపీడలు పెరగడంతో పురుగుల మందుల కోసం అదనంగా ఖర్చు చేయాల్సి వస్తుందని వాపోయారు. అలాగే మరో 20 రోజుల్లో పంట కోతకు రాబోతోంది. ఎకరాకి ?4,000 నుంచి ?5,000 వరకు హార్వెస్టింగ్ ఖర్చవుతోందని రైతులు అంటున్నారు. ఎకరాకి 5 క్వింటాళ్లకు మించి దిగుబడి వచ్చే పరిస్థితి లేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత ఏడాది అధిక వర్షాలు, ఈ ఏడాది వర్షాభావ పరిస్థితులతో వరుసగా నష్టపోయామని సోయా రైతులు వాపోతున్నారు. ఆదిలాబాద్ జిల్లాలో సోయా రైతులకు సంబంధించి గత సంవత్సరం చూసుకుంటే ఏదైతే సరిగ్గా ఖాతా వచ్చే సమయంలోనే అతి వృష్టి వర్షాలు కురవడంతో పూర్తిగా పెద్ద ఎత్తున నష్టపోయారో, పూర్తిగా దిగుబడి గణనీయంగా తగ్గిపోవడంతో సోయా రైతులు పెద్ద మొత్తంలో నష్టపోయిన పరిస్థితి కనిపించింది. ఈ సంవత్సరం అయినా సోయా కచ్చితంగా ఆశాజనకంగా ఉంటుందా అనే దానితో పూర్తిగా 63,000 ఎకరాలకు పైగా సాగు చేశారు. ఈ నేపథ్యంలోనే ఇప్పటివరకు అంతా బాగానే ఉన్నా, వర్షాభావ పరిస్థితుల్లో కూడా తట్టుకుని నిలిచే పరిస్థితులు ఉన్నప్పటికీ కూడా, సరిగ్గా ఖాతా సమయంలో వర్షాలు లేకపోవడము, వర్షానికి వర్షానికి దూరం పెరగడంతో పూర్తిగా ఆ ఖాతాలో ఉన్న కాయలనేవి నిండకుండా అలానే ఉండిపోయాయి. ఆ తర్వాత సమయం ఒకసారి వెళ్ళిపోయిన తర్వాత, ఖాతా దశకు సంబంధించిన సమయం వెళ్ళిపోయిన తర్వాత వర్షాలు కురవడంతో ఇటు ఒకవైపు మొక్కలు ఆ సోయా పంటకు సంబంధించిన మొక్కలు పంట పూర్తిగా పెరిగి పచ్చదనంగా కనిపిస్తున్నప్పటికీ, కాయ మాత్రం అలానే ఉండిపోయింది. దీంతో దిగుబడిపై గణనీయంగా ప్రభావం పడుతుందని కూడా చెప్తున్నారు. దాదాపు ఎకరాకి 10 క్వింటాళ్లు రావాల్సిన సోయా





పంట దాదాపు 5 క్వింటాళ్లకు కూడా మించని పరిస్థితి ఉంది. ఈ నేపథ్యంలోనే పూర్తిగా పెద్ద ఎత్తున నష్టపోతున్నారు. పూర్తిగా వర్షాభావ పరిస్థితుల వల్ల పూర్తిగా చీడ పీడలకు సంబంధించిన దానికి సంబంధించి ప్రభావం కూడా ఉంది. పూర్తిగా ఇటు ఖర్చు పెరుగుతూ వచ్చింది. పెట్టుబడి గణనీయంగా పెరిగింది. పూర్తిగా దీనికి సంబంధించి ఇప్పటికైనా అధికారులు దీనిపై ప్రత్యేక దృష్టి సారించి ఆదుకోవాలని అయితే రైతులు కోరుతున్న పరిస్థితి అయితే కనిపిస్తోంది. రెండు తెలుగు రాష్ట్రాల్లో కూడా వర్షాభావ పరిస్థితులే కనిపిస్తున్నాయి. కావున రైతులు తీవ్రంగా నష్ట పోతున్నారు వాళ్ల పంటలకి ఎంత నీళ్లు కావాలో అంత నీళ్లు అందించే పరిస్థితి ఎక్కడా లేదు. మొత్తం పంట ఎండిపోతున్నాయి. ఏక్కడ నుండి నీళ్లు వదిలే పరిస్తితి లేదు. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. కావున నష్టపోయిన రైతులని ఖచ్చితంగా ప్రభుత్వం ఆదుకోవాలి. వాళ్లు ఏదో ఒక నిర్ణయం తీసుకునే లోపే ప్రభుత్వం తరఫున వాళ్లు నష్టపోయిన దానికి ఎంతో కొంత ఆదుకోవడం వల్ల వాళ్లు తదుపరి పంట వేసుకోవడానికి కూడా అది దోహదపడుతుంది. కావున ప్రభుత్వం ఏం చేస్తారో చూద్దాం...

# ప్రీ-ప్రైమరీ పోస్టుల భర్తీలో అక్రమాలకు తావివ్వొద్దు

- బీజేపీ



**భూపాలపల్లి జోర్దార్ ప్రతినిది:**చిట్యాల మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో భర్తీ చేయనున్న ప్రీ-ప్రైమరీ ఇన్‌స్ట్రక్టర్, ఆయా పోస్టుల నియామకాల్లో అక్రమాలకు తావివ్వొద్దని బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి మైదం శ్రీకాంత్ డిమాండ్ చేశారు.

పోస్టుల కోసం దరఖాస్తు చేసుకున్న అర్హులైన అభ్యర్థులకు కాకుండా, కొందరు అధికార పార్టీ నాయకులు ఒక్కో పోస్టుకు రూ.50 వేల నుంచి రూ.లక్ష వరకు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు.

ఈ ఆరోపణలపై సంబంధిత అధికారులు విచారణ జరిపి వాస్తవాలను వెల్లడించాలని కోరారు.

నియామకాలను అర్హత, మెరిట్ ఆధారంగా పూర్తిగా పారదర్శకంగా నిర్వహించాలని, స్థానిక ఎమ్మెల్యే వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని శ్రీకాంత్ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బీజేపీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపట్టి,అవసరమైతే కలెక్టరేట్ ముట్టడి చేస్తామని హెచ్చరించారు.

# రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి సంస్థకు చెల్లించాల్సిన, బకాయిలు వెంటనే చెల్లించాలి

- కార్మికుల ప్రధాన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి.
- మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు అమ్రాజుల శ్రీదేవి.

**బెల్లంపల్లి జోర్దార్ ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి సంస్థకు చెల్లించాల్సిన 55 వేల కోట్ల బకాయిలను వెంటనే చెల్లించాలని, కార్మికుల ప్రధాన సమస్యలైనా ఆరు డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని, మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యురాలు అమ్రాజుల శ్రీదేవి డిమాండ్ చేశారు.

ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, సింగరేణి సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం నుండి రావాల్సిన బకాయిలను జాప్యం లేకుండా వెంటనే చెల్లించాలని, కార్మికుల సమస్యలపై ఈ నెల 30న సీసీసీలో ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఈ ధర్నా కార్యక్రమనికి రాష్ట్ర అధ్యక్షులు, రాంచందర్ రావు, మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు, ఈటల రాజేందర్, శాసనసభ పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ ఎర్రబెల్లి, తదితరులు హాజరవుతున్నారని తెలిపారు.



రాష్ట్ర ప్రభుత్వం చెల్లించే బకాయిలతో సింగరేణి సంస్థ ఆర్థికంగా బలోపేతంతో అవుతుందని, కార్మికుల సంక్షేమానికి ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు.

2025--26 ఆర్థిక సంవత్సరానికి వాస్తవ లాభాలను ప్రకటించి, 40 శాతం వాటాను కార్మికులకు చెల్లించాలని డిమాండ్ చేశారు.

మెడికల్ బోర్డు జాప్యం లేకుండా ప్రతి నెల మూడు మెడికల్ బోర్డులు నిర్వహించాలని, ఎలాంటి అక్రమాలు, అన్యాయాలకు తావులేకుండా పారదర్శకంగా అర్హులైన కార్మికులను అన్ఫిట్ చేయాలని కోరారు.

కార్మికుల సొంత ఇంటి కలను నెరవేర్చేందుకు రెండు గుంటల స్థలం కేటాయించి, ఇల్లు నిర్మించుకునేందుకు బ్యాంకు రుణ సదుపాయం కల్పించాలని, కార్మికుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, అవసరమైన పనిముట్లు, హెల్మెట్లు, సేఫ్టీ షూస్, ఇతర భద్రతా పరికరాలను నాణ్యతతో సకాలంలో అందించాలని విజ్ఞప్తి చేశారు.

డిస్మిస్ అయిన కార్మికుల కేసులను మానవతా దృక్పథంతో, నిబంధనలకు అనుగుణంగా పునఃపరిశీలించి, అర్హత ఉన్న కార్మికులకు మరో అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు.

కార్మికుల హక్కులకు, సమస్యల పరిష్కారానికి బీజేపీ నిరంతరం పోరాడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షురాలు ధార కళ్యాణి, కార్యదర్శి ఎర్రోజు శ్రీనివాస్, మద్దెర్ల శీనివాస్, దూది ప్రకాష్, నల్లుల సంగీత, గాండ్లమహేష్, పుల్లూరి రాము, గంధం అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రంలో ఘనంగా

## కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి ఉత్సవాలు



**ఆదిలాబాద్,జోర్దార్ ప్రతినిధి:**కొండా లక్ష్మణ్ బాపూజీ 111 వ జయంతి ఉత్సవాలను ప్రభుత్వ ఆధ్వర్యంలో ఆదిలాబాద్ జిల్లా కేంద్రం లో కొండా లక్ష్మణ్ బాపూజీ చౌరస్తాలో ఘనంగా నిర్వహించడం జరిగింది.

తెలంగాణ ఉద్యమకారుడు, స్వాతంత్ర్య సమర యోధుడు, ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా మాజీ జిల్లా కలెక్టర్ రాజశ్రీ షా ఆయనకు ఘన నివాళులు అర్పించారు.

పద్మశాలి సంఘం నాయకులు పట్టణంలోని కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఆదిలాబాద్ పట్టణంలో కొండా లక్ష్మణ్ బాపూజీ గారి విగ్రహాన్ని ఏర్పాటు చేసుకొని అర్పించడం జరుగుతుందన్నారు.

తెలంగాణ సమాజం కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన సేవలు చిరస్మరణీయమని ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషి నేటి తరానికి స్ఫూర్తి దాయకమన్నారు. తొలి దశ తెలంగాణ ఉద్యమంలో కొండ లక్ష్మణ్ బాపూజీ తన మంత్రి పదవిని సైతం పక్కన పెట్టే ఉద్యమంలో ముందుండి పోరాడిన అన్నారు.

సమైక్య రాష్ట్రంలో తెలంగాణ ఉద్యమ ఉద్యమ పార్టీకి జల విహార్ వద్ద స్థలంతో పాటు భవనాన్ని దానంగా ఇచ్చిన వ్యక్తి కొండ లక్ష్మణ్ బాపూజీ అని పేర్కొన్నారు. చంద్ర బాబు నాయుడు తన సమైక్య బుద్ధితో పార్టీ కార్యాలయాన్ని కూల్చేసి తన నిరంకుశత్వాన్ని బయట పెట్టారన్నారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, బీసీ వెల్ఫేర్ డైరెక్టర్ సోనియా, అదిలాబాద్ ఎంపీ గెడం నగేష్, అది లాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్, జిల్లా తాలూకా పద్మశాలి సంఘం నాయకులు మరియు బీసీ సంఘం నాయకులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

# కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న తౌటం ఝూన్సీరాణి రవీందర్





**కమలాపూర్ జోర్దార్ ప్రతినిధి:**హనుమకొండ కలెక్టర్ తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన స్వర్గీయ కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చాహత్ బజ్పాయ్, వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి గార్లతో కలిసి జయంతి కార్యక్రమంలో కమలాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్, తౌటం ఝూన్సీరాణి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ. స్వాతంత్ర్య ఉద్యమంలో, తెలంగాణ తొలి దశ మరియు మలిదశ ఉద్యమంలో పాల్గొని, మంత్రి పదవులను తృణప్రాయంగా త్యాజించిన కొండా లక్ష్మణ్ బాపూజీ ఒక చరిత్ర సృష్టించారని, తెలంగాణ కోసం చివరి శ్వాస వరకు పోరాడిన కొండా లక్ష్మణ్ బాపూజీకి భారతరత్న ఇవ్వాలని డిమాండ్ చేశారు.

అనంతరం హంటర్ రోడ్‌లోని వీవర్స్ హాస్టల్‌లో రాష్ట్ర తెలుగు అకాడమీ చైర్మన్ కూరపాటి వెంకట్ నారాయణని సన్మానించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు బచ్చు ఆనందం, బొప్ప శివ శంకర్, పులికంటి రాజేందర్, వెంగళ వేణు గోపాల్, సత్కూరి సంతోష్, బింగి శ్రీధర్, నల్ల సత్యం, కేదాసు వెంకన్న, పద్మశాలి ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు బిసి సంఘ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ముద్దులైన పేదలకు చీరలు,దోతుల పంపిణీ





**హుజురాబాద్ జోర్దార్ ప్రతినిధి:**హుజురాబాద్ కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ ప్రతినిధులు హుజురాబాద్ మునిసిపల్ పరిధిలోని గణేష్ నగర్ లో 48 మంది మహిళ వృద్ధులకు చీరలు, పదిమంది పురుషవృద్ధులకు దోతులను ట్రస్టు నిర్వాహకులు సామాజిక కార్యకర్త డాక్టర్ గంగిశెట్టి జగదీశ్వర్ రెండవ వార్డ్ కౌన్సిలర్, ఇతర కౌన్సిలర్స్ చేతుల మీదుగా పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా కౌన్సిలర్స్ మాట్లాడుతూ మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ గత 15 సంవత్సరాలుగా సమాజంలో చేస్తున్న వివిధ సేవా కార్యక్రమాలను తాము చూస్తున్నట్లు , భవిష్యత్తులో మధురమ్మ ట్రస్ట్ చేస్తున్న సేవా కార్యక్రమాలకు అండగా ఉంటామని తెలిపి అభినందించారు.

ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ సమ్రీన్ గఫార్, ఎండి కాలిక్, బి మొగిలి, ఈ సమ్మయ్య, కో ఆప్షన్ మెంబర్స్ జి జమదగ్ని, అలీమ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కాజీపేట శ్రీనివాస్, మానవ వికాస వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుంటాల బుచ్చయ్య, తెలంగాణ ఆదివాసి తోటి తెగ సంక్షేమ సంఘం ఆర్థిక కార్యదర్శి ఎస్ బిక్షపతి, టి ఎస్ జి ఆర్ ఈఏ జనరల్ సెక్రటరీ కోయల్ కార్ దుర్గాజి, ప్రధానోపాధ్యాయురాలు కవిత, అంగన్వాడి మేడం అంజలి, కాంగ్రెస్ నాయకులు ఎండి ముఖిద్ ఎస్ వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

RNI NO.TGTEL/25/A5224
జోర్దార్
JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక
అవినీతి అంతం - మా పంతం
సోమవారం, సెప్టెంబర్ 28 2026



## తుమ్మిళ్ల గేట్లు ఎత్తి అలంపూర్ రైతులకు సాగునీరు విడుదల



**జోగులాంబ గద్వాల్ జోర్దార్ ప్రతినిధి:** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గ రైతులకు సాగునీరు అందించేందుకు ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి, అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు చేసిన కృషికి ఫలితంగా, తుమ్మిళ్ల లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు గేట్లను ఎత్తి సాగునీటిని విడుదల చేశారు.

రైతులకు సాగునీరు అందించాలని కోరుతూ ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి, ఎమ్మెల్యే విజయుడు గతంలో తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రిని కలిసి వినతిపత్రం సమర్పించడంతో పాటు, జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్‌తోనూ మాట్లాడి తుమ్మిళ్ల ప్రాజెక్టు ద్వారా నీటిని విడుదల చేయాలని కోరారు. రైతులు సాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో వారి విజ్ఞప్తికి స్పందించి అధికారులు తుమ్మిళ్ల ప్రాజెక్టు గేట్లను ఎత్తి నీటిని విడుదల చేశారు. తుమ్మిళ్ల నుంచి సాగునీరు విడుదల కావడంతో అలంపూర్ నియోజకవర్గ పరిధిలోని రైతుల్లో హర్షం వ్యక్తమవుతోంది.

నీటి లభ్యతతో పంటల సాగుకు ఊతం లభిస్తుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## కుటుంబ కలహాలతో భార్యపై గోడ్డలతో దాడి
## కేసు నమోదు సిఐ కరుణాకర్




**హుజురాబాద్ జోర్దార్ ప్రతినిధి:** హుజురాబాద్ మండలం సిరిసపల్లిలో కుటుంబ కలహాలతో భార్యపై భర్త గో డ్డలతో దాడి చేశాడు. ఇంట్లో పని చేస్తున్న చల్పూరు వనజ పై భర్త ముత్తయ్య వెనుక నుంచి తలపై గోడ్డలతో దాడి చేయడంతో తీవ్ర రస్త్రాశ్రవమయింది స్థానికులు ఆమెను ఆసుపత్రికి తరలించారు .ఘటనపై వనజ ఫిర్యాదు మేరకు ముత్తయ్యపై సెక్షన్ 109 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ కరుణాకర్ తెలిపారు.

## బోథ్ మండల కేంద్రంలో ఘనంగా
## కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు




**ఆదిలాబాద్,జోర్దార్ ప్రతినిధి:** కొండ లక్ష్మణ్ బాపూజీ 111 వ జయంతి కార్యక్రమాన్ని ఈరోజు బూత్ మండల కేంద్రంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది మరియు మండల అధ్యక్షులు మాట్లాడుతూ కొండ లక్ష్మణ్ బాపూజీ స్వతంత్ర సమరయోధుడు తెలంగాణ ఉద్యమ నేత బహుజన హక్కుల కోసం పోరాడిన మహానీయుడు కొండ లక్ష్మణ్ బాపూజీ గారి త్యాగాలను సేవలను చిరాస్మరణీయం తెలంగాణ సమాజానికి ఆయన జీవితం ఎప్పటికీ స్ఫూర్తిదాయకం ఆశయాలను స్మరించుకుంటూ ఆయన ఆశయ సాధనాలను ప్రతి గులాబాంధవుడు మార్గంలో నడవాలని తెలియజేయడం జరిగింది.

## శాంతినగర్ దత్తాత్రేయ స్వామి ఆలయంలో భజనలు



**జోగులాంబ గద్వాల్ జోర్దార్ ప్రతినిధి:** శాంతినగర్ లోని దత్తాత్రేయ స్వామి ఆలయంలో భక్తిశ్రద్ధలతో భజన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని దత్తాత్రేయ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భజనలతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయింది. కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ సేవలు వెలకట్టలేనివి



- ఎర్ర తిరుపతి పదవీ విరమణ సభలో ఎమ్మెల్సీ శ్రీపాల్‌రెడ్డి

**(ఎల్కతుర్తి జోర్దార్ ప్రతినిధి)** ఉపాధ్యాయుడిగా, సంఘ నాయకుడిగా శ్రీ ఎర్ర తిరుపతి అందించిన సేవలు అభినందనీయమని గౌరవ ఎమ్మెల్సీ శ్రీపాల్‌రెడ్డి కొనియాడారు. ఎల్కతుర్తి మండలం దామెర ఎస్సీ కాలనీలోని ఎంపీపీఎస్ ఎల్‌ఎఫ్‌ఎల్ హెడ్‌మాస్టర్ శ్రీ ఎర్ర తిరుపతి పదవీ విరమణ సందర్భంగా అభినందన సభను ఘనంగా నిర్వహించారు.

పీఆర్‌టీయూ టీఎస్ ఎల్కతుర్తి మండల శాఖ అధ్యక్షుడు నాతాడి సుధాకర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ శ్రీపాల్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత 30 సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతూ విద్యార్థులకు, ఉపాధ్యాయులకు సేవలందించిన ఎర్ర తిరుపతి సేవలు వెలకట్టలేనివని అన్నారు. పీఆర్‌టీయూ టీఎస్ సంఘ సేవకు అంకితమై, సంఘాన్ని బలోపేతం చేయడంలో ఆయన కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఎమ్మెల్సీ తెలిపారు. మంచి ఫిట్‌మెంట్‌తో పీఆర్‌సీ సాధించేందుకు బాధ్యతగా పని చేస్తామని చెప్పారు.

రాబోయే వేసవిలో ఉపాధ్యాయులకు ప్రమోషన్లు, ట్రాన్స్‌ఫర్లు జరిగేలా కృషి చేస్తామని, మిగిలిన ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కూడా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా అధ్యక్షుడు పాలితి శ్రీహరి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్ల ఉపేంద్రరెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షుడు మండల తిరుపతిరెడ్డి, వరంగల్ జిల్లా అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి మహేందర్, మాజీ ప్రధాన కార్యదర్శి గఫార్‌తో పాటు హన్మకొండ జిల్లా 14 మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, పీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర, జిల్లా, మండల బాధ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అక్షరాల బాటలో అమ్మలు.. ఆత్మవిశ్వాసమే గెలుపు

- పన్నూర్‌లో 'అమ్మకు అక్షరమాల' పరీక్ష.. మహిళలను ప్రోత్సహించిన సర్పంచ్ చిందం మహేష్



**రామగిరి జోర్దార్ ప్రతినిధి:** మహిళా అక్షరాస్యత, సాధికారతే లక్ష్యంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న 'ఉల్లాస్--అమ్మకు అక్షరమాల' కార్యక్రమంలో భాగంగా రామగిరి మండలం పన్నూర్ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు పరీక్ష నిర్వహించారు. చదువును మధ్యలోనే నిలిపివేసిన మహిళలను గుర్తించి, వారు తిరిగి విద్యను కొనసాగించేలా 'ఇందిరా మహిళా శక్తి' కార్యక్రమం ద్వారా సెర్ప్ ప్రోత్సహిస్తోంది. ఈ కార్యక్రమం ద్వారా మహిళలు అక్షరాస్యులుగా మారడంతో పాటు విద్యాపరంగా, సామాజికంగా సాధికారత సాధించే అవకాశం కలుగుతోందని నిర్వాహకులు తెలిపారు.పరీక్షా కేంద్రాన్ని పన్నూర్ గ్రామ సర్పంచ్ చిందం మహేష్ సందర్శించి పరీక్ష రాస్తున్న మహిళలను అభినందించారు. చదువుకు వయసుతో సంబంధం లేదని, విద్యే జీవితాన్ని మార్చే బలమైన ఆయుధమని అన్నారు. ప్రతి మహిళ అక్షరాస్యత సాధించి ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఉల్లాస్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన వారికి నేరుగా పదో తరగతి పరీక్ష రాసే అవకాశం లభిస్తుందని, మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మహిళలను ఆర్థికంగానే కాకుండా విద్యాపరంగా, సామాజికంగా సాధికారత దిశగా తీసుకెళ్లడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.

కార్యక్రమంలో ఉప సర్పంచ్ కావేటి మల్లేశ్వరి, వార్డు సభ్యులు సదానందం, వీఏ గాజుల వనిత, వీవో ఓబీ సల్యాల మహదేవి తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## అయిజకు మంజూరైన కోర్టును గద్వాలకు తరలిస్తే, ఊరుకోం

**జోగులాంబ గద్వాల్ జోర్దార్ ప్రతినిధి:** అయిజకు మంజూరైన జూనియర్ సివిల్ కోర్టును గద్వాలకు తరలిస్తే ఊరుకునేది లేదని, ఉద్యమం చేపడతామని, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎస్. రామచంద్రారెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గతంలో అయిజ నుంచి తరలిపోయిన ఎస్సీ గురుకుల పాఠశాల, ఆర్డీఎస్ కార్యాలయాలను వెంటనే అయిజకు తిరిగి తీసుకు రావాలని డిమాండ్ చేశారు.

లేదంటే పెద్ద ఎత్తున పోరాటం చేపడతామని హెచ్చరించారు.



## క్రీడాకారులు జాతీయస్థాయిలోనూ పథకాలు సాధించి రాష్ట్ర కీర్తి ప్రతిష్టలను దేశం నలుమూలల వ్యాపింపచేయాలీ

- అథ్లెటిక్ లెజెండ్, విశ్రాంత అడిషనల్ ఎస్పీ పులియాల రవికుమార్.



**(హనుమకొండ జోర్దార్ ప్రతినిధి)** వరంగల్ జిల్లా హనుమకొండ జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు పి, కిషన్, (సీఐ మడికొండ) ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన సబ్ జూనియర్స్,జూనియర్స్,సీనియర్స్ ఛాంపియన్ షిప్ పోటీలు నిర్వహించగా, గెలుపొందిన క్రీడాకారులకు రిటైర్డ్ అడిషనల్ ఎస్పి, బెల్లంపల్లి అథ్లెటిక్స్ లెజెండ్, కోల్ ఇండియా 400 హర్డిల్స్ గోల్డ్ మెడలిస్ట్, పులియాల రవికుమార్, మెడల్స్, సర్టిఫికెట్లను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్రీడాకారులు జాతీయ స్థాయిలను పథకాల సాధించి తెలంగాణ రాష్ట్ర కీర్తి ప్రతిష్టలను దేశం నలుమూలల వ్యాపింప చేయాలని ఆకాంక్షించారు.

ఈ క్రీడా పోటీలకు రాష్ట్రం నలుమూలల నుండి వివిధ విభాగాలలో 2వేల మంది క్రీడాకారులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి కొండా లక్ష్మణ్ బాపూజీ



- రామగిరిలో ఘనంగా జయంతి వేడుకలు
- బాపూజీ ఆశయాలను ఆచరణలో పెట్టాలని పిలుపు

**రామగిరి జోర్దార్ ప్రతినిది:** తెలంగాణ ఉద్యమ నేత, స్వాతంత్ర్య సమరయోధుడు, నిస్వార్థ ప్రజాసేవకుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను రామగిరి మండల పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షుడు బండారి సదానందం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ సమాజం కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన పోరాటం, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన అందించిన సేవలను స్మరించుకున్నారు. ముఖ్యంగా చేనేత రంగం అభివృద్ధికి బాపూజీ చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. ఆయన చూపిన మార్గంలో నడుస్తూ సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. బాపూజీ ఆశయాలను కేవలం జయంతి, వర్ధంతి కార్యక్రమాలకే పరిమితం చేయకుండా వాటిని ఆచరణలో పెట్టాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల పద్మశాలి సంఘం గౌరవ అధ్యక్షుడు యెల్ల రాంమూర్తి, జిల్లా ఉపాధ్యక్షుడు కొలిపాక సత్తయ్య, చిలువేరు స్వామి, రామగిరి మండల ల్యాబ్ అసోసియేషన్ అధ్యక్షుడు కుంట చక్రవర్తి, పన్నూర్ వార్డు సభ్యులు ప్రదీప్, వైష్ణవి, షాపింగ్ కాంప్లెక్స్ సభ్యులు కుమారస్వామి, రమణ, శ్రీధర్, కుమార్, భారత్, శంకర్, రాధాకృష్ణ, రఘుపతి, సారయ్యతో పాటు యువత, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సేవా చేసే గుణం గొప్పది



వడ్డేపల్లి మండల కేంద్రం ఐన శాంతినగర్ లో సేవా సమితి సభ్యుడు షేక్ అస్లాం షరీఫ్ తన తండ్రి 31 వ వర్ధంతి ని పురస్కరించుకొని స్థానిక గ్రంథాలయం కు వివిధ పోటీ పరీక్షలకు సిద్ధం అయ్యే అభ్యర్థుల కొరకు సుమారు ముప్పై వేల విలువైన పుస్తకాలు బహుకరించారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమం వక్తలు మాట్లాడుతు " సేవా గుణం అందరికి ఉండదని, అలాంటి గుణం అస్లాం కు ఉండటం అభినందనీయమని, హైదరాబాద్ కు వెళ్ళి చదువుకోలేని వారు, ఈ పుస్తకాలు సద్వినియోగం చేసుకోవాలని, అస్లాం ను చూసి చాలామంది స్ఫూర్తిగా తీసుకోవాలి అని, తన శక్తి మేర ఏదో రకంగా సమాజం కొరకు పాటు పడుతున్న అస్లాం మన మధ్య లో ఉండటం సంతోషకరమైన విషయం అన్నారు. ఈ సందర్భంగా గ్రంథాపాలకుడు కరుణాకర్, సహాయకులు రాజకుమార్, శ్రీకాంత్, కౌన్సిలర్ విజయభాస్కర్, కోఆపషన్ మెంబెర్ మాలిక్ కు అస్లాం ప్రత్యేక బహుమతి, శాలువా తో సన్మానం చేశారు. విలువైన పుస్తకాలు గ్రంథాలయం కు బహుకరించిన దాత అస్లాం కు గ్రంథాలయ సిబ్బంది శాలువా, దండతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఖాజా, నాగరాజు, రాజు నిరుద్యోగులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి కరాటే పోటీలలో హుజురాబాద్ విద్యార్థుల ప్రతిభ

**హుజురాబాద్ జోర్దార్ ప్రతినిధి:** హనుమకొండ జిల్లా బట్టుపల్లిలో ఇటీవల జరిగిన జాతీయ స్థాయి కరాటే ఛాంపియన్షిప్ కియా జపాన్ ఫోటో కం కరాటే అసిస్టెంట్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీలలో, హుజూరాబాద్ జి ఎస్ కే డి ఐ కరాటే అకాడమీ విద్యార్థులు పాల్గొని పథకాలు సాధించారని కరాటే మాస్టర్ ఎస్కే జలీల్ తెలిపారు.

ఈ పోటీలలో ఎస్.కె సదుల్లా బాబా స్పారింగ్ లో లో బంగారు పతకం, భాను తేజ కటాస్ బంగారు పతకం, సాయి చరణ్ స్పారింగ్ లో బంగారు పతకం, కటాస్ లో వెండి పతకం ,హుమేరా తస్లీమ్ కటాస్ లో బంగారు పతకం, వినూత్న కటాస్ లో బంగారు పతకం, సాక్షిత్ కటాస్ లో బంగారు పతకం, హేమ కటాస్ బంగారు పతకం, ఎస్. కె. గౌసియా కటాస్ లో బంగారు పతకం, సాధించిందని ఆయన తెలిపారు. బంగారు పతకం సాధించిన హుజురాబాద్ క్రీడాకారులను కరీంనగర్ ఉమ్మడి జిల్లా కళాకారుల సంఘం అధ్యక్షులు డాక్టర్ విష్ణుదాసు గోపాల్ రావు, తెలంగాణ రిటైర్డ్ ఆల్ పెన్షనర్స్ సంఘం జిల్లా అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్, రిటైర్డ్ పిడి కొన్ని రాజిరెడ్డి, 17వ వార్డ్ కౌన్సిలర్ మొహమ్మద్ కాలిక్ హుస్సేన్, ఉప్పు శ్రీనివాస్ పటేల్, న్యూ కాకతీయ మోడల్ స్కూల్ కరస్పాండెంట్ బి రాజ్ కుమార్, ప్రిన్సిపాల్ వెంగళరావు, డైరెక్టర్ వి గోపాల్, కరాటే మాస్టర్ తదితరులు అభినందించారు,



RNI NO.TGTEL/25/A5224
జోర్దార్
JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక
అవినీతి అంతం - మా పంతం

# చట్టాలు కఠినం.. అమలే కీలకం!

- **మహిళల భద్రతకు 2013 చట్టం.. బాలల రక్షణకు 2012లో ప్రత్యేక చట్టం**
- **హన్మకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అధ్యాపకుడిపై బాలికను వేధించారనే ఆరోపణలు.. విచారణపై ఆసక్తి**




**(హన్మకొండ జోర్దార్ ప్రతినిధి)**పని ప్రదేశాల్లో మహిళలకు భద్రత కల్పించడం, బాలలపై లైంగిక నేరాలను అరికట్టడం కోసం దేశంలో ప్రత్యేక చట్టాలు అమల్లో ఉన్నాయి. కాలాను గుణంగా చోటుచేసుకున్న ఘటనలు, మహిళలు--బాలల రక్షణ అవసరాన్ని దృష్టిలో పెట్టుకుని ఈ చట్టాలు రూపుదిద్దుకున్నాయి. అయితే చట్టాలు ఎంత బలంగా ఉన్నా.. వాటిని నిష్పక్షపాతంగా అమలు చేయడమే అసలు పరీక్షగా మారుతోంది.
ఈ నేపథ్యంలో హన్మకొండలోని ఓ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తెలుగు అధ్యాపకుడిపై బాలికను లైంగికంగా వేధించారనే ఆరోపణలు వెలుగులోకి రావడం చర్చనీయాంశంగా మారింది.

### 2013లో మహిళల రక్షణకు కీలక చట్టం

పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపులను నిరోధించేందుకు పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపుల నిరోధం, నిషేధం, పరిష్కార చట్టం--2013 అమల్లోకి వచ్చింది. దీనిని సాధారణంగా పని ప్రదేశాల మహిళల రక్షణ చట్టంగా పరిగణిస్తారు.
ఈ చట్టానికి నేపథ్యంగా 1992లో రాజస్థాన్‌లో జరిగిన భన్వరీదేవి ఘటన, అనంతరం సుప్రీంకోర్టు ఇచ్చిన విశాఖ మార్గదర్శకాలు--1997 ఉన్నాయి. పని ప్రదేశాల్లో మహిళలకు సురక్షిత వాతావరణం కల్పించేందుకు దేశవ్యాప్తంగా ఒక సమగ్ర చట్టం అవసరమనే నేపథ్యంలో 2013లో ఈ చట్టం రూపుదిద్దుకుంది.
పని ప్రదేశంలో మహిళకు అసౌకర్యం కలిగించే లైంగిక స్వభావం గల ప్రవర్తన, వ్యాఖ్యలు, అనుచిత స్పర్శలు, లైంగిక ప్రయోజనం కోసం ఒత్తిడి చేయడం వంటి చర్యలు చట్ట పరిధిలోకి రావచ్చు.

### ఫిర్యాదుల పరిష్కారానికి వ్యవస్థ

పని ప్రదేశాల్లో మహిళలు ఫిర్యాదు చేసేందుకు అంతర్గత ఫిర్యాదుల పరిష్కార కమిటీ ఏర్పాటు చేయడం చట్టంలోని ముఖ్యమైన అంశాల్లో ఒకటి. ఫిర్యాదు వచ్చినప్పుడు నిర్ణీత విధానంలో విచారణ జరిపి, సంబంధిత పక్షాలకు అవకాశం కల్పించి, నివేదిక ఆధారంగా చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది.
విద్యాసంస్థలు కూడా పని ప్రదేశాల పరిధిలోకి వస్తాయి. అందువల్ల అక్కడ పనిచేసే మహిళా ఉద్యోగులు, అధ్యాపకులకు కూడా చట్టపరమైన రక్షణ ఉంటుంది.

### 2012లో బాలల కోసం ప్రత్యేక చట్టం

ఇక పద్దెనిమిదేళ్లలోపు బాలబాలికలపై లైంగిక నేరాలను నిరోధించేందుకు బాలలపై లైంగిక నేరాల నిరోధక చట్టం--2012 రూపొందించారు. ఈ చట్టం 2012 నవంబరు 14 నుంచి అమల్లోకి వచ్చింది.
ఈ చట్టం రూపుదిద్దుకోవడానికి ప్రధాన కారణం.. బాలలపై జరిగే లైంగిక నేరాలను ప్రత్యేకంగా గుర్తించి, వారి వయసు, మానసిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని ప్రత్యేక రక్షణ కల్పించాల్సిన అవసరం.
బాలలపై లైంగిక వేధింపులు, లైంగిక దాడులు, తీవ్రమైన లైంగిక నేరాలు, లైంగిక ఉద్దేశంతో బాలలను వేధించడం వంటి అంశాలకు ఈ చట్టం ప్రత్యేక నిబంధనలు కల్పిస్తుంది.

### బాలల గుర్తింపును కాపాడటం కూడా బాధ్యతే

బాలలపై లైంగిక నేరాలకు సంబంధించిన వ్యవహారాల్లో బాధిత బాలిక లేదా బాలుడి గుర్తింపును బహిర్గతం చేయకుండా చూడటం అత్యంత ముఖ్యమైన అంశం.
వార్తా ప్రచురణలోనూ వారి పేరు, చిరునామా, పాఠశాల వంటి వివరాల ద్వారా గుర్తింపు బయట పడకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది.

### హన్మకొండ ఘటనలోనూ విచారణే కీలకం

హన్మకొండలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తెలుగు అధ్యాపకుడిపై బాలికను లైంగికంగా వేధించారనే ఆరోపణలు వెలుగులోకి వచ్చిన నేపథ్యంలో సంబంధిత అధికారులు నిబంధనల ప్రకారం వ్యవహరించాల్సిన అవసరం ఉంది.
అయితే ఆరోపణలు వాస్తవమా కాదా అన్నది అధికారిక విచారణలోనే తేలాల్సి ఉంటుంది. ఫిర్యాదు చేసిన బాలిక భద్రత, గోప్యతను కాపాడటంతో పాటు, ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తికి చట్టపరమైన ప్రక్రియను పాటించడం కూడా అవసరం.

### చట్టం పుస్తకాల్లో కాదు.. ఆచరణలో కనిపించాలి

మహిళల రక్షణ కోసం 2013లో ప్రత్యేక చట్టం.. బాలల భద్రత కోసం 2012లో ప్రత్యేక చట్టం.. మార్గదర్శకాలు, ఫిర్యాదు వ్యవస్థలు, విచారణ విధానాలు అన్నీ ఉన్నప్పటికీ.. వాటి సమర్థ అమలే అత్యంత కీలకం.

విద్యాబుద్ధులు నేర్పాల్సిన ప్రదేశాల్లో భద్రతపై ప్రశ్నలు తలెత్తకూడదు.
మహిళలకు గౌరవం.. బాలలకు రక్షణ.. ఇవి కేవలం చట్టపరమైన బాధ్యతలే కాదు.. ప్రతి విద్యాసంస్థ పాటించాల్సిన కనీస సామాజిక బాధ్యత కూడా.

# కరీంనగర్ ఏ డి ఏ పదవి కోసం అంత పట్టుదల ఎందుకు?

- **ఏడీఓగా మూడేళ్లు.. ఏవోగా ఆరేళ్లు.. మధ్యలో జిల్లా బాధ్యతలు.. అయినా మళ్లీ అదే సీటుపై ఆసక్తి?**
- **ఫోకల్--నాన్‌ఫోకల్ నిబంధనల అమలుపై ఉద్యోగ వర్గాల్లో ప్రశ్నలు**




**కరీంనగర్ జోర్దార్ ప్రతినిధి:**కరీంనగర్ సీటు చుట్టూ ఓ అధికారి వ్యవహారశైలి ప్రస్తుతం ఉద్యోగ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఒకే ప్రాంతంలో ఏళ్ల తరబడి విధులు నిర్వహించినప్పటికీ, మళ్లీ అదే స్థానంపై ఆసక్తి చూపుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అసిస్టెంట్ డివిజనల్ అధికారిగా సుమారు మూడేళ్లు, ఏవోగా ఏకంగా ఆరేళ్లు పనిచేసిన అనంతరం మధ్యలో జిల్లా స్థాయి బాధ్యతలు నిర్వహించినా తిరిగి కరీంనగర్ సీటుపైనే దృష్టి సారిస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

### ఏళ్ల తరబడి అదే చోట.. మళ్లీ అదే పోస్టుపై కన్ను?

సాధారణంగా బదిలీల సమయంలో ఉద్యోగుల సర్వీసు కాలం, దీర్ఘకాలిక పోస్టింగ్, ఫోకల్--నాన్‌ఫోకల్ నిబంధనలు, గతంలో నిర్వహించిన బాధ్యతలు వంటి అంశాలను పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుంది. అయితే ఈ వ్యవహారంలో ఆ నిబంధనలు ఏ మేరకు అమలయ్యాయన్నదే ఇప్పుడు ప్రశ్నగా మారింది.
మరో కార్యాలయానికి వెళ్లాల్సిన ఉద్యోగిని తిరిగి అదే కార్యాలయానికి తీసుకొచ్చారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. నిజంగా అలాంటి పోస్టింగ్ జరిగితే దానికి ఆధారమైన నిబంధన ఏమిటి? సంబంధిత ఉత్తర్వులు ఏం చెబుతున్నాయి? అనే అంశాలపై స్పష్టత రావాల్సి ఉంది.

### ఫోకల్--నాన్‌ఫోకల్ రూల్స్ ఏమయ్యాయి?

బదిలీల్లో ఫోకల్, నాన్‌ఫోకల్ పోస్టులకు సంబంధించి నిబంధనలు ఉన్నప్పటికీ, వాటి అమలులో ప్రత్యేక మినహాయింపులు కల్పించారనే ఆరోపణలు ఉద్యోగ వర్గాల్లో వినిపిస్తున్నాయి. నిబంధనలు అందరికీ సమానంగా వర్తించాల్సి ఉండగా, కొందరి విషయంలో భిన్నంగా వ్యవహరించారనే విమర్శలు కూడా వస్తున్నాయి.
అయితే ఇవి ప్రస్తుతం వినిపిస్తున్న ఆరోపణలు, విమర్శలు మాత్రమే. వాటి వాస్తవాలను సంబంధిత బదిలీ ఉత్తర్వులు, పోస్టింగ్ వివరాలు, అధికారిక రికార్డులు, అమలులో ఉన్న నిబంధనలను పరిశీలించిన తర్వాతే నిర్ధారించాల్సి ఉంటుంది.

### 'ఆ సీటు' కోసం ఇంత పట్టుదల ఎందుకు?

ఏడీఓగా మూడేళ్లు.. ఏవోగా ఆరేళ్లు.. మధ్యలో జిల్లా స్థాయి బాధ్యతలు.. అయినా మళ్లీ కరీంనగర్ సీటుపైనే ఆసక్తి ఎందుకు? అన్నదే ఉద్యోగ వర్గాల్లో ప్రధాన చర్చగా మారింది.
ఒకసారి బదిలీ అయిన ఉద్యోగికి తిరిగి అదే కార్యాలయంలో పోస్టింగ్ కల్పించడానికి ఏ నిబంధన ఆధారమైంది? ప్రత్యేక అనుమతులు ఏమైనా ఉన్నాయా? ఫోకల్--నాన్‌ఫోకల్ నిబంధనలు ఎలా వర్తింపజేశారు? అన్న ప్రశ్నలకు అధికారిక సమాధానాలు రావాల్సి ఉంది.

### ఉన్నతాధికారులు పరిశీలించాలి

ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు సమగ్రంగా పరిశీలించి, సంబంధిత బదిలీ ఉత్తర్వులు, గత పోస్టింగ్ కాలం, ఫోకల్--నాన్‌ఫోకల్ నిబంధనలు, మినహాయింపులకు సంబంధించిన అనుమతులను పరిశీలించాలని ఉద్యోగ వర్గాలు కోరుతున్నాయి.
నిబంధనలు అందరికీ సమానంగా వర్తిస్తున్నాయా? ప్రత్యేక మినహాయింపులు ఏమైనా ఇచ్చారా? అన్నది అధికారిక విచారణతో స్పష్టమవుతుందని వారు పేర్కొంటున్నారు. ఈ వ్యవహారంపై వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని ఎర్రజెండా నాయకులు డిమాండ్ చేస్తున్నారు.
ఆరోపణలపై సంబంధిత అధికారి, శాఖ ఉన్నతాధికారుల వివరణ కూడా వెలు వడాల్సి ఉంది.

# హైదరాబాదులో జరిగే మాలల సభను విజయవంతం చేయాలి



- **మాల స్టూడెంట్స్ జేఏసీ చైర్మన్ మాదాసు పిలుపు.**

**హుజురాబాద్ జోర్దార్ ప్రతినిధి:**మాలలకు జరుగుతున్న అన్యాయాన్ని రోస్టర్ సవరణ కోసం అక్టోబర్ 4న హైదరాబాదులో మాల విద్యార్థులు, నిరుద్యోగులు, ఉద్యోగులు నిర్వహించే, సభను విజయవంతం చేయాలని, మాల విద్యార్థి జేఏసీ చైర్మన్ మాదాసు రాహుల్ రావు అన్నారు. శనివారం హుజురాబాద్ కు చేరుకున్న మాల విద్యార్థుల జేఏసీకి హుజురాబాద్ మాల సంఘం ఘనంగా స్వాగతం పలికింది. ఈ సందర్భంగా మాలల గోడ ప్రతులను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ మాలలకు జరుగుతున్న అన్యాయాలపై రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను పర్యటిస్తున్నామని, మాల సామాజిక వర్గానికి జరుగుతున్న అన్యాయాలపై ప్రతి ఒక్కరూ గలం విప్పాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు.
రోస్టర్ సవరణ సాధన లక్ష్యంగా అక్టోబర్ 4న ఉస్మానియా యూనివర్సిటీలో నిర్వహించనున్న ఈ మహాసభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర నాయకులు ఆక సతీష్, రాష్ట్ర కార్యదర్శి పసుల స్వామి, కౌన్సిలర్ సొల్లు సునీత, కాంగ్రెస్ నాయకులు సొల్లు బాబు, సందమల్ల బాబు, వేముల పుష్పలత, పోతుల సంజీవ్, యాదగిరి, బెల్లి వెంకటస్వామి, పిట్ట శ్రీనివాస్, నర్సింగం, తదితరులు పాల్గొన్నారు.

# పంజాల రాజును పరామర్శించిన బి ఆర్ ఎస్ నాయకులు



**హుజురాబాద్. జోర్దార్ ప్రతినిది:** బొత్తలపల్లి ఉప సర్పంచ్ పంజాల రాజు బైక్ ప్రమాదంలో గాయాలు కాగా, బిఆర్ఎస్ నాయకులు ఉప సర్పంచ్ల ఫోరం హుజురాబాద్ మండలం అధ్యక్షులు వన్నాల శివాజీ, మంద సతీష్, కందుగుల ఉప సర్పంచ్ శనిగరపు ఐలయ్య, రాజపల్లి ఉపసర్పంచ్ గిన్నరపు మహేందర్, జూపాక ఉప సర్పంచ్ బండి నరేష్, రంగాపూర్ ఉపసర్పంచ్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రమేష్, కందుగుల గుండారపు చంద్రశేఖర్, లింగాపూర్ టిఆర్ఎస్ సీనియర్ నాయకులు బోత్తలపల్లిలోని తన నివాసంలో పరామర్శించి, త్వరగా కోలుకోవాలని తన కుటుంబ సభ్యులను ఓదార్చి సానుభూతి వ్యక్తం చేశారు.

# పోలవరం జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షులుగా తుర్రం.అశోక్ కుమార్



**ఆంధ్రప్రదేశ్ జోర్దార్ బ్యూరో న్యూస్ చింతూరు:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పోలవరం జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షుడిగా తుర్రం అశోక్ కుమార్ ను అధిష్టానం నిర్ణయించారు.
అశోక్ కుమార్ 2013లో కార్యకర్తగా మొదలైన ప్రస్థానం, 2017లో క్రియాశీల కార్యకర్తగా 2017 నుండి 2020 వరకు చింతూరు మండల అధ్యక్షులుగా, 2021 నుండి 2024 వరకు ఉమ్మడి జిల్లా అల్లూరి సీతారామరాజు జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షులుగా నియమితులై పార్టీకి అనేక సేవలు అందించారు.
జిల్లా అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఎటపాక నుంచి అరకు వరకు 22 మండలాల గిరిజన మోర్చా మండల అధ్యక్షులు, మండల కమిటీలు వేశారు, అనంతరం పార్టీ జిల్లా కార్యక్రమాల్లో పాల్గొంటూ పార్టీ కోసం పనిచేశారు. అధిష్టానం సేవలను గుర్తించి మరోసారి నూతన జిల్లాలో గిరిజన మోర్చా జిల్లా బాధ్యతలు అప్పగించినట్లు సమాచారం.
బాధ్యతలు అప్పగించినందుకు గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు పాంగి రాజారావు కు, పాయం వెంకయ్య కు, బుల్లి కొండలు దొరకు కృతజ్ఞతలు తెలిపారు.
భారతీయ జనతా పార్టీ నాయకులు,కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.

# కుంగ్‌ఫూ కరాటేలో జగదీష్ హేమంత్‌కుమార్‌కు బ్లాక్ బెల్ట్




**ఎర్రవల్లి,(జోగులాంబ గద్వాల జోర్దార్ ప్రతినిధి):** ఎర్రవల్లి మండల కేంద్రంలో టైగర్స్ గ్రూప్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన కుంగ్‌ఫూ కరాటే బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్‌లో జగదీష్, హేమంత్‌కుమార్ బ్లాక్ బెల్ట్ సాధించారు. గత ఐదేళ్లుగా మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణ పొందుతున్న వీరు పరీక్షలో ప్రతిభ కనబరిచి బ్లాక్ బెల్ట్‌లు అందుకున్నారు. వీరితో పాటు మరో 50 మంది విద్యార్థులు వివిధ స్థాయి నూతన బెల్ట్‌లు, సర్టిఫికెట్లు పొందారు.కార్యక్రమానికి ఎర్రవల్లి గ్రామ సర్పంచ్ అనిత కృష్ణసాగర్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు బెల్ట్‌లు, సర్టిఫికెట్లు అందజేశారు. అంతకుముందు విద్యార్థులు కుంగ్‌ఫూ కరాటే కటాస్, స్పారింగ్, జిమ్నాస్టిక్స్, జూడో, కిక్ బాక్సింగ్, టైల్స్ బ్రేకింగ్ తదితర విన్యాసాలను ప్రదర్శించారు. పెట్రోల్ మంటల్లో మండుతున్న పెంకులను పగలగొట్టి విద్యార్థులు ప్రదర్శించిన సాహస విన్యాసాలు ఆకట్టుకున్నాయి. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సర్పంచ్ అభినందించారు. అనంతరం విద్యార్థులు సర్పంచ్ అనిత కృష్ణసాగర్‌ను శాలువాలతో ఘనంగా సన్మానించారు.కుంగ్‌ఫూ కరాటే మాస్టర్లు విజయ్, పల్లె రాజులు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో శిక్షణ పొందుతూ మార్షల్ ఆర్ట్స్‌లో ప్రతిభ కనబరుస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు మన్నెం, నర్సింలు, భానుచందర్, రాములు, శ్రీకాంత్‌రెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు.

# తీగలగుట్టపల్లి అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీ నియామకం



**కరీంనగర్ జిల్లా జోర్దార్ న్యూస్ ప్రతినిధి:**తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం తీగలగుట్టపల్లి 2వ డివిజన్ నూతన కమిటీని సభ్యులు ఓటింగ్ ద్వారా ఎన్నుకున్నారు.
డివిజన్ అధ్యక్షుడిగా నేరువట్ల శ్రవణ్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా సుంకే రామకృష్ణను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు.
అనంతరం నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులకు సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు క్యాదాసి ప్రభాకర్ నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా క్యాదాసి ప్రభాకర్ మాట్లాడుతూ డా. బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాల్సిన బాధ్యత యువతపై ఉందన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడేందుకు యువత ముందుండాలని పిలుపునిచ్చారు. సమాజంలోని అణగారిన, బలహీన వర్గాల హక్కుల పరిరక్షణకు సంఘటితంగా పనిచేయాలని సూచించారు. ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా నూతన కమిటీ సభ్యులు కృషి చేయాలని కోరారు. తీగలగుట్టపల్లి 2వ డివిజన్‌లో సంఘాన్ని మరింత బలోపేతం చేస్తామని నూతన అధ్యక్షుడు నేరువట్ల శ్రవణ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి సుంకే రామకృష్ణ తెలిపారు. డివిజన్‌లోని ప్రజా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు. అంబేద్కర్ ఆశయాలు, రాజ్యాంగ విలువలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్లానింగ్ కమిటీ చైర్మన్ గజ్జల ఆనందరావు, రాష్ట్ర కార్యదర్శి మీసాల సాయిలు, జిల్లా ఉపాధ్యక్షులు తప్పట్ల అంజయ్య, నిరుకుల్లా అనిల్, జిల్లా ప్రధాన కార్యదర్శి మానాల నారాయణ, నగర అధ్యక్షుడు నక్క అన్వేష్, జంగపల్లి మల్లయ్య, కవ్వంపల్లి రవి, కొత్తూరి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.
హాజరైన సభ్యులు నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

RNI NO.TGTEL/25/A5224
అవినీతి అంతం - మా పంతం

## ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి
# ఉత్సవాలు ఘనంగా నిర్వహణ




**(వరంగల్ జోర్దార్ ప్రతినిధి)**ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి ఉత్సవాలను బి.సి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వరంగల్‌లోని గోపాలస్వామి గుడి సమీపంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి,జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఐఏఎస్, కూడా చైర్మన్ గుండు సుధారాణి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మీసాల ప్రకాశ్, లు పాల్గొని ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.
బాపూజీ తెలంగాణ ఉద్యమం, సామాజిక న్యాయం, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి చేసిన సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు.
ఈ కార్యక్రమం లో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి పుష్పలత, వరంగల్ ఆర్డీవో సుమ, వరంగల్ తహసిల్దార్ శ్రీకాంత్, ప్రజాప్రతినిధులు, అధికారులు, బీసీ సంఘాల నాయకులు, వివిధ సంఘాల ప్రతి నిధులు, ప్రజలు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి చెక్కులను అందజేసిన
# బూస ప్రశాంత్



**కరీంనగర్ జిల్లా చంద్ర న్యూస్ ప్రతినిధి:**కరీంనగర్ జిల్లా కొత్తపల్లి మండలం బద్దిపల్లి గ్రామంలో రాష్ట్ర రవాణా డ బి. సి. సంక్షేమ శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్, సహకారం తో వెలగందుల ప్రణీత్కు సీఎం రిలీఫ్ సహాయ నిధి చెక్కును కొత్తపల్లి మండలం యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కామన్ పూర్ 2వ వార్డ్ మెంబెర్ బూస ప్రశాంత్, కొత్తపల్లి మండల అధ్యక్షులు పంజాల స్వామి గౌడ్, ఏఎంసి డైరెక్టర్ పంజాల శ్రీనివాస్, బద్దిపల్లి వార్డ్ సభ్య కోడూరి శ్రీనివాస్ గౌడ్, బుస సంపత్, బుస అభిలాష్, అందజేశారు.
ప్రణీత్ సీఎం రేవంత్ రెడ్డికి, మంత్రి పొన్నం ప్రభాకర్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# బోయ మహేష్ మృతి
## విషాదంలో కుటుంబ సభ్యులు



**జోగులాంబ గద్వాల్ జోర్దార్ ప్రతినిధి:** వడ్డేపల్లికి చెందిన బోయ మహేష్ గుండెపోటుతో ఆదివారం మృతి చెందారు. ఆకస్మికంగా గుండెపోటు రావడంతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మహేష్ మృతితో కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు తీవ్ర విషాదంలో ఉన్నారు.
మహేష్ మృతదేహాన్ని బంధువులు ,స్నేహితులు, శ్రేయోభిలాషులు, పలువురు సందర్శించి నివాళులర్పించారు.

# మత్తు పదార్థాల వినియోగానికి దూరంగా యువత ఉండాలి

- **జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**(వరంగల్ జోర్దార్ ప్రతినిధి)**వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో నిర్వహించిన "నశా ముక్త్ యువ -- వికసిత్ భారత్" 100 వారాల నశా ముక్త్ యువ అభియాన్లో భాగంగా ఏర్పాటు చేసిన ఆరోగ్య, అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొన్నారు.
ఈ కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రాజి రెడ్డి, ఎంజీఎం సూపరింటెండెంట్ డాక్టర్ రామ్ కుమార్ రెడ్డి, ఎన్ఐటీ వరంగల్ ప్రొఫెసర్ వెంకన్న తదితరుల పాల్గొన్నారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని సూచించారు. మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలపై విద్యార్థులు, యువతలో విస్తృతంగా అవగాహన కల్పించాల్సిన అవసరం




ఉందన్నారు.

**యోగ, ధ్యానం ద్వారా సత్ప్రవర్తన అలవర్చుకోవాలి**
ప్రతి ఒక్కరూ నిత్యం యోగ సాధన, ధ్యానం చేయడం ద్వారా మానసిక ప్రశాంతతతో పాటు సత్ప్రవర్తనను అలవర్చుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. వ్యసనం మనిషిని క్రమంగా బానిసగా మారుస్తుందని, దానికి లోనుకాకుండా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు.

**ప్రతి ఒక్కరూ తమకు తామే బాధ్యత వహించాలి**
మత్తు పదార్థాలకు దూరంగా ఉండేలా ప్రతి ఒక్కరూ తమకు తామే బాధ్యత వహించడంతో పాటు, తమ కుటుంబ సభ్యులు, స్నేహితులు, తోటి విద్యార్థులను కూడా చైతన్యపరచాలని కలెక్టర్ సూచించారు.
యువత తమ శక్తి, సామర్థ్యాలను విద్య, క్రీడలు, నైపుణ్యాభివృద్ధి, సమాజ సేవ వంటి సానుకూల కార్యక్రమాల వైపు మళ్లించాలని అన్నారు.
మత్తు పదార్థాల రహిత సమాజ నిర్మాణానికి ప్రభుత్వ శాఖలతో పాటు విద్యాసంస్థలు, వైద్యులు, తల్లిదండ్రులు, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో పనిచేయాలని ఆమె పేర్కొన్నారు.ప్రతి ఒక్కరు మరొక్కరితో పోచుకోనుండా.. మన సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలని కలెక్టర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.
కార్యక్రమం లో వాల్ పోస్టర్ రిలీజ్ తో పాటు ప్రతి ఒక్కరి తో ప్రతిజ్ఞ చేయించారు..
ఈ కార్యక్రమం ఏం జి యం డాక్టర్లు, అధికారులు, వైద్య విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పోక్సో చట్టం–2013 అంటే ఏమిటి?

- **పనిప్రదేశంలో మహిళలపై లైంగిక వేధింపుల నివారణ, నిషేధం, పరిష్కార చట్టం**

**సెక్షన్ 2(ఎన్) -- లైంగిక వేధింపుల నిర్వచనం:**
శారీరక సంపర్కం, లైంగిక కోరికతో కూడిన డిమాండ్, అశ్లీల వ్యాఖ్యలు, అశ్లీల చిత్రాలు చూపడం, ఇతర అసభ్య శారీరక, శబ్ద, అశబ్ద ప్రవర్తన.

**సెక్షన్ 3 -- లైంగిక వేధింపులను నిరోధించడం:**
పదోన్నతి, జీతం పెంపు ఆశ చూపి లైంగిక సహాయం కోరడం, శత్రుత్వపూరిత పని వాతావరణం సృష్టించడం నిషేధం.

**సెక్షన్ 4 -- అంతర్గత కమిటీ:**
10 మంది పైబడిన ప్రతి కార్యాలయంలో అంతర్గత కమిటీ తప్పనిసరి. అధ్యక్షురాలు సీనియర్ మహిళా ఉద్యోగి. ఇద్దరు ఉద్యోగులు, ఒక బయటి స్వచ్ఛంద సంస్థ లేదా న్యాయ నిపుణుడు సభ్యులుగా ఉంటారు. కమిటీ కాలపరిమితి మూడు సంవత్సరాలు.

**సెక్షన్ 6, 7 -- స్థానిక కమిటీ:**
10 మంది లోపు ఉద్యోగులు ఉన్న సంస్థలు, గృహ కార్మికుల ఫిర్యాదుల కోసం జిల్లా కలెక్టర్ స్థానిక కమిటీని ఏర్పాటు చేస్తారు. జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి నోడల్ అధికారిగా ఉంటారు.

**సెక్షన్ 9 -- ఫిర్యాదు:**
బాధితురాలు లేదా ఆమె తరఫున సంఘటన జరిగిన మూడు నెలల్లోపు అంతర్గత కమిటీ లేదా స్థానిక కమిటీకి లిఖితపూర్వక ఫిర్యాదు చేయాలి. సరైన కారణం ఉంటే మరో మూడు నెలలు పొడిగించవచ్చు.

**సెక్షన్ 10 -- రాజీ ప్రక్రియ:**
బాధితురాలు కోరితేనే రాజీ ప్రక్రియ చేపట్టాలి. డబ్బును రాజీకి ప్రాతిపదికగా పెట్టకూడదు. రాజీ విఫలమైతే విచారణ కొనసాగుతుంది.

**సెక్షన్ 11 -- విచారణ:**
అంతర్గత కమిటీకి సివిల్ కోర్టుకు ఉన్న కొన్ని అధికారాలు ఉంటాయి. విచారణను 90 రోజుల్లో పూర్తి చేయాలి. విచారణ గోప్యంగా జరగాలి.

**సెక్షన్ 12 -- మధ్యంతర ఉపశమనం:**
విచారణ సమయంలో బాధితురాలికి మూడు నెలల సెలవు, వేరే విభాగానికి బదిలీ వంటి ఉపశమన చర్యలు తీసుకోవచ్చు.
అవసరమైతే నిందితుడిని బాధితురాలికి దూరంగా ఉంచవచ్చు.

**సెక్షన్ 13 -- విచారణ నివేదిక:**
నేరం రుజువైనట్లయితే 10 రోజుల్లో యజమానికి నివేదిక సమర్పించి, తగిన చర్య లేదా శిక్షను సిఫార్సు చేయాలి.

**సెక్షన్ 14 -- తప్పుడు ఫిర్యాదు:**
ఉద్దేశపూర్వకంగా తప్పుడు ఫిర్యాదు చేయడం లేదా తప్పుడు సాక్ష్యాలను సృష్టించడం జరిగితే చర్యలు తీసుకోవచ్చు. అయితే ఫిర్యాదు నిరూపించబడకపోవడం మాత్రమే తప్పుడు ఫిర్యాదుగా పరిగణించరాదు.

**సెక్షన్ 19 -- యజమాని విధులు:**
అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, అంతర్గత కమిటీ వివరాలను ప్రదర్శించడం, వార్షిక నివేదికను ప్రభుత్వానికి సమర్పించడం వంటి బాధ్యతలు యజమానిపై ఉంటాయి.

**సెక్షన్ 26 -- శిక్ష:**
అంతర్గత కమిటీ ఏర్పాటు చేయకపోవడం వంటి నిబంధనల ఉల్లంఘనకు రూ.50,000 వరకు జరిమానా విధించవచ్చు. పునరావృత ఉల్లంఘనలకు మరింత కఠినమైన చర్యలు తీసుకోవచ్చు.

**పార్ట్ -- బి : పోక్సో చట్టం, 2012 (2019 సవరణతో)**

**లైంగిక నేరాల నుండి పిల్లల రక్షణ చట్టం**
**సెక్షన్ 3, 4 -- చొచ్చుకుపోయే లైంగిక దాడి:**
పిల్లలపై చొచ్చుకుపోయే లైంగిక దాడికి కనీసం 10 సంవత్సరాల జైలు శిక్ష, జరిమానా ఉంటుంది. 16 ఏళ్ల లోపు పిల్లలపై జరిగే కొన్ని తీవ్రమైన నేరాలకు మరింత కఠినమైన శిక్షలు ఉంటాయి.

**సెక్షన్ 5, 6 -- తీవ్రమైన చొచ్చుకుపోయే లైంగిక దాడి:**
పోలీసు, సైనికుడు, ప్రభుత్వ ఉద్యోగి, బంధువు, పాఠశాల సిబ్బంది వంటి అధికారంలో ఉన్న వ్యక్తులు నేరానికి పాల్పడినప్పుడు అది తీవ్రమైన నేరంగా పరిగణించబడుతుంది. పరిస్థితులను బట్టి 20 సంవత్సరాల నుంచి యావజ్జీవ కారాగార శిక్ష, కొన్ని సందర్భాల్లో మరణశిక్ష వరకు ఉండవచ్చు.

**సెక్షన్ 7, 8 -- లైంగిక దాడి:**
లైంగిక ఉద్దేశంతో పిల్లల శరీరాన్ని తాకడం వంటి చొచ్చుకుపోని లైంగిక దాడులకు శిక్ష ఉంటుంది.

**సెక్షన్ 9, 10 -- తీవ్రమైన లైంగిక దాడి:**
అధికారంలో ఉన్న వ్యక్తి లేదా చట్టంలో పేర్కొన్న ప్రత్యేక పరిస్థితుల్లో నేరానికి పాల్పడితే అది తీవ్రమైన లైంగిక దాడిగా పరిగణించబడుతుంది.

**సెక్షన్ 11, 12 -- లైంగిక వేధింపు:**
అశ్లీల మాటలు, చేష్టలు, చిత్రాలు చూపడం, పిల్లలను లైంగికంగా ప్రేరేపించే చర్యలకు పాల్పడటం వంటి వాటిని లైంగిక వేధింపులుగా పరిగణిస్తారు.

**సెక్షన్ 13, 14, 15 -- పిల్లలను అశ్లీల చిత్రీకరణకు ఉపయోగించడం:**
పిల్లలను అశ్లీల చిత్రీకరణకు ఉపయోగించడం, అలాంటి విషయాలను నిల్వ చేయడం, ప్రసారం చేయడం లేదా ఇతరులకు అందించడం వంటి చర్యలకు చట్టపరమైన శిక్షలు ఉంటాయి.

సెక్షన్ 19 -- ఫిర్యాదు తప్పనిసరి:
పిల్లలపై నేరం జరిగినట్లు తెలిసిన ప్రతి వ్యక్తి పోలీసులకు లేదా ప్రత్యేక బాలల పోలీసు విభాగానికి సమాచారం ఇవ్వాలి.

**సెక్షన్ 20 -- మీడియా, వైద్యుల బాధ్యత:**
బాధిత పిల్లల గుర్తింపును మీడియా వెల్లడించకూడదు. వైద్యులు అవసరమైన చికిత్స అందించి, నేరానికి సంబంధించిన సమాచారాన్ని పోలీసులకు తెలియజేయాలి.

**సెక్షన్ 21 -- సమాచారం ఇవ్వకపోతే శిక్ష:**
నేరం గురించి తెలిసి కూడా సమాచారం ఇవ్వకపోతే చట్టం ప్రకారం శిక్ష విధించవచ్చు. సంస్థ అధిపతులకు కూడా ప్రత్యేక బాధ్యతలు ఉంటాయి.

**సెక్షన్ 23 -- గుర్తింపు గోప్యత:**
బాధిత పిల్లల పేరు, ఫోటో, చిరునామా లేదా గుర్తింపును వెల్లడించే ఇతర వివరాలను ప్రచురించకూడదు.

**సెక్షన్ 24, 26 -- పోలీసు విధానం:**
పిల్లల వాంగ్మూలాన్ని సున్నితమైన విధానంలో నమోదు చేయాలి. పిల్లలను రాత్రివేళ పోలీస్ స్టేషన్‌కు పిలవరాదు. విచారణలో పిల్లల భద్రత, గౌరవం కాపాడాలి.

**సెక్షన్ 33--38 -- కోర్టు విధానం:**
ప్రత్యేక పోక్సో కోర్టులో విచారణ జరుగుతుంది. పిల్లలకు అనుకూలమైన వాతావరణంలో విచారణ నిర్వహించాలి. అవసరమైన సందర్భాల్లో వీడియో సమావేశం వంటి సౌకర్యాలను ఉపయోగించవచ్చు. పిల్లలను నిందితుడితో నేరుగా ఎదురెదురుగా నిలబెట్టకుండా తగిన రక్షణ కల్పించాలి.

**ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ:**
ప్రతి జిల్లాలో పోక్సో కేసుల విచారణకు ప్రత్యేక న్యాయస్థానాలు, జిల్లా బాలల రక్షణ విభాగాలు పనిచేస్తున్నాయి.

**రావుల రాజేశం**
**కవి,రచయిత,వ్యాసకర్త,సామాజికవేత్త,**
**కౌన్సిలర్, జర్నలిస్ట్**
**77801 85674.**

# చావు బతుకుల్లో చిన్నారి
## దాతల సహాయం కోసం ఎదురు చూస్తున్న తల్లిదండ్రులు

- **30 లక్షల ఖర్చు చేశాం, కన్నీటితో సాయం కోసం వేడుకుంటున్న తల్లిదండ్రులు.**

**హుజురాబాద్ జోర్దార్ ప్రతినిది:**పలక బలపం పట్టుకొని బడిబాట పట్టాల్సిన వయసు, ఆడుతూ పాడుతూ తల్లిదండ్రుల ఒడిలో గడపాల్సిన చిన్నారి, కానీ విధిగా కుటుంబంపై పగ పట్టినట్లు మూడేళ్ల చిన్నారి అంతుచిక్క ని అలయ వ్యాధితో బాధపడుతూ ఆసుపత్రి మంచంపై మృత్యువుతో పోరాడుతున్నాడు, ప్రాణాపాయస్థితిలో ఉన్న చిన్నారిని కాపాడేందుకు తల్లిదండ్రులు దాతలు సాయం కోసం కన్నీటితో ఎదురుచూస్తున్నారు. హుజురాబాద్ మండలం శాలపల్లి గ్రామానికి చెందిన జడల సుధాకర్ మౌనిక దంపతుల కుమారుడు, రెండు నెలల క్రితం తీవ్ర జ్వరం రావడంతో ఆసుపత్రికి తీసుకెళ్లగా వైద్య పరీక్షల్లో పుట్టుకతోనే కాలేయ సంబంధిత సమస్య ఉన్నట్లు వైద్యులు గుర్తించారు. చికిత్స కోసం ఇప్పటికే సుమారు 5 లక్షల వరకు ఖర్చు చేసినప్పటికీ ఆరోగ్యం మెరుగు పడలేదనీ, పరిస్థితి విషమించటంతో కుటుంబ సభ్యులు హైదరాబాదులోని రెయిన్ బో ఆసుపత్రికి తరలించారనీ, నిపుణులైన వైద్యులు పరీక్షించి చిన్నారి ప్రాణాలను



కాపాడాలంటే అత్యవసరంగా లివర్ ట్రాన్స్ ప్లాంటేషన్ చేయాలని సూచించగా, ఇందుకు 30 లక్షల వరకు ఖర్చు అవుతుందని తెలుపగా తల్లిదండ్రులు మా బిడ్డను కాపాడండి మీరే మాకు దేవుళ్ళు, అంటూ దాతల సహాయం కోసం ఎదురుచూస్తున్నారు.
చిన్నారి ఆసుపత్రి మంచంపై ప్రాణాలతో పోరాడుతుంటే తల్లిదండ్రులు కన్నీటి పర్యంతరం అవ్వడమే తప్ప ఏమి చేయాలో తోచని స్థితిలో ఉన్నారు.
ఇప్పటికే అప్పులు చేసి చికిత్స చేయించిన వారికి 30 లక్షల భారీ మొత్తాన్ని సమకూర్చడం సాధ్యం కాని పని, అందుకే దయార్ద్ర హృదయులు, దాతలు, దాతృత్వ సంస్థలు, ముందుకొచ్చి తమ బిడ్డ ప్రాణాలను కాపాడాలని ఆర్థిక సహాయం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.
రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి నిధి నుండి మా కుమారుని చికిత్స కోసం కావలసిన నిధులు మంజూరు చేయించి ఆదుకోవాలని వేడుకుంటున్నారు.
చిన్నారి ప్రాణాల కోసం మీ చిన్న సహాయం కూడా ఒక కుటుంబానికి పెద్ద ఆశగా మారుతుందనీ, దాతలు పరిస్థితిని గుర్తించి ఆర్థిక సహాయం అందించాలని వేడుకుంటున్నారు.

సహాయం కోసం ఫోన్ పే ,గూగుల్ పే**9949946640** కు పంపాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# కెరీర్ పీక్‌లో ఉండగానే ప్రమాదం.. ఎనిమిది నెలలపాటు మంచానికే పరిమితం



తెలుగు ప్రేక్షకులకు పరిచయం అవసరం లేని కథానాయికల్లో స్నేహ ఒకరు. సహజమైన అందం, చక్కటి అభినయం, కుటుంబ కథా చిత్రాల్లో ఒదిగిపోయే నటనతో ఆమె తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్నారు. ముఖ్యంగా గ్లామర్‌కు మాత్రమే పరిమితం కాకుండా నటనకు ప్రాధాన్యం ఉన్న పాత్రలను ఎంచుకుంటూ తెలుగు, తమిళ చిత్ర పరిశ్రమల్లో మంచి పేరు సంపాదించారు. స్నేహ అసలు పేరు సుహాసిని. తమిళ సినిమాలతో కెరీర్ ప్రారంభించిన ఆమె.. తెలుగులోనూ వరుస అవకాశాలు అందుకున్నారు.గోపీచంద్ హీరోగా తెరకెక్కిన తొలివలపు చిత్రంతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన స్నేహ.. ఆ తర్వాత 'ప్రియమైన నీకు' సినిమాతో మరింత దగ్గరయ్యారు. ఆ సినిమా విజయం ఆమె కెరీర్‌కు మంచి ఊపునిచ్చింది. ఆ తర్వాత వెనుదిరిగి చూడకుండా వరుస సినిమాల్లో నటిస్తూ స్టార్ హీరోయిన్‌గా ఎదిగారు. హనుమాన్ జంక్షన్, వెంకీ, సంక్రాంతి, రాధాగోపాళం, శ్రీరామదాసు, మహారథి, మధుమాసం, ఏవండోయ్ శ్రీవారు, పాండురంగడు వంటి చిత్రాల్లో విభిన్న పాత్రలు పోషించి తెలుగు ప్రేక్షకుల అభిమానాన్ని సొంతం చేసుకున్నారు.గోపీచంద్ హీరోగా తెరకెక్కిన తొలివలపు చిత్రంతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన స్నేహ.. ఆ తర్వాత 'ప్రియమైన నీకు' సినిమాతో మరింత దగ్గరయ్యారు. ఆ సినిమా విజయం ఆమె కెరీర్‌కు మంచి ఊపునిచ్చింది. ఆ తర్వాత వెనుదిరిగి చూడకుండా వరుస సినిమాల్లో నటిస్తూ స్టార్ హీరోయిన్‌గా ఎదిగారు. హనుమాన్ జంక్షన్, వెంకీ, సంక్రాంతి, రాధాగోపాళం, శ్రీరామదాసు, మహారథి, మధుమాసం, ఏవండోయ్ శ్రీవారు, పాండురంగడు వంటి చిత్రాల్లో విభిన్న పాత్రలు పోషించి తెలుగు ప్రేక్షకుల అభిమానాన్ని సొంతం చేసుకున్నారు.ముఖ్యంగా కుటుంబ ప్రేక్షకుల్లో స్నేహకు ప్రత్యేకమైన క్రేజ్ ఏర్పడింది. అయితే స్నేహ కెరీర్‌లో జరిగిన ఓ సంఘటన ఆమెను కుంగదీసిందట. కెరీర్ మంచి స్థాయిలో

# ప్యారడైజ్ సినిమా చూసిన కేటీఆర్.. కేసీఆర్ పాత్ర గురించి ఏమన్నారంటే



హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లోని సుదర్శన్ థియేటర్‌కు మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వెళ్లారు. నాని, శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో తెరకెక్కిన 'ది పారడైజ్' సినిమాను పార్టీ సభ్యులతో కలిసి వీక్షించారు కేటీఆర్ . చాలా ఏళ్ల తర్వాత థియేటర్‌లో సినిమా చూశానని ఎక్స్‌లో వెల్లడించారు. సినిమా చాలా బాగుందని, దర్శకుడు అద్భుతంగా తెరకెక్కించారని, నాని నటన ఆకట్టుకుందని కేటీఆర్ ప్రశంసించారు. ఎమ్మెల్యే శంకరన్న పాత్ర గురించి ఎంత చెప్పినా తక్కువేనని, ఆ పాత్ర స్ఫూర్తి ఏమిటో అందరికీ తెలుసని వ్యాఖ్యానించారు. కేటీఆర్ రాకతో థియేటర్ వద్ద అభిమానులు, ప్రేక్షకులు భారీగా తరలివచ్చారు. చాలా ఏళ్ల తర్వాత థియేటర్‌లో సినిమా చూసేందుకు వచ్చినట్లు ఎక్స్ ( ట్విట్టర్) ద్వారా వెల్లడించిన కేటీఆర్.నాచురల్ స్టార్ నాని, దర్శకుడు శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో వచ్చిన "ది పారడైజ్" చిత్రాన్ని చూశారు కేటీఆర్. తనకు ఇష్టమైన నటుడు నాని సినిమాను చూసేందుకు శనివారం రాత్రి థియేటర్‌కు వెళ్లారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్. సినిమాలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హావభావాలు, స్టైలింగ్‌ను పోలి ఉండే "శంకరన్న" (ప్రియదర్శి) పాత్రపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. కేటీఆర్ రాకతో థియేటర్ ఆవరణకు భారీగా ప్రేక్షకులు, అభిమానులు చేరుకున్నారు. .సినిమా చూసిన తర్వాత కేటీఆర్ మాట్లాడుతూ.. ది పారడైజ్ సినిమా చాలా బాగుంది. సామాజిక అంశాన్ని బలంగా తెరపై ఆవిష్కరించారు. దర్శకుడు అద్భుతంగా తెరకెక్కించారు. కథ, పాత్రలు, సన్నివేశాలను ప్రభావవంతంగా చూపించారు. నాని అద్భుతమైన నటనతో ఆకట్టుకున్నారు. పాత్రకు పూర్తిగా న్యాయం చేశారని కేటీఆర్ అన్నారు. అలాగే మీరూ శంకరన్న పాత్ర ప్రత్యేక ఆకర్షణ, ఆ పాత్ర గురించి ఎంత చెప్పినా తక్కువే. సినిమాలోని సామాజిక అంశాలు, పాత్రల సంఘర్షణ ప్రేక్షకులను ఆలోచింపజేస్తాయని అన్నారు కేటీఆర్. అభినందించారు.

# ఆ కండిషన్‌తోనే బిగ్ బాస్ కు వెళ్ళా.. ఒక్క రూపాయి కూడా రాలేదు.



బాలీవుడ్‌లో తన డాన్స్, గ్లామర్‌తో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నోరా ఫతేహి.. ప్రస్తుతం భారతీయ సినీ ప్రేక్షకులకు పెద్దగా పరిచయం అవసరం లేని పేరు. కెనడాకు చెందిన ఈ ముద్దుగుమ్మ డాన్స్ పెర్ఫార్మెన్స్‌తో పాటు మ్యూజిక్ ఆల్బమ్స్, సినిమాల్లో స్పెషల్ సాంగ్స్ ద్వారా భారీ క్రేజ్ సంపాదించుకున్నారు. అయితే నేడు స్టార్‌గా కొనసాగుతున్న నోరా ప్రయాణం అంత సులభంగా సాగలేదు. కెరీర్ ప్రారంభంలో ఆర్థిక ఇబ్బందులు, అవకాశాల కోసం ఎదురుచూపులు, పారితోషికం చెల్లింపుల విషయంలో ఎదురైన సమస్యలను ఆమె స్వయంగా వెల్లడించారు.

ఇటీవల ఓ పాడ్‌కాస్ట్‌లో పాల్గొన్న నోరా ఫతేహి తన కెరీర్ ప్రారంభ దశకు సంబంధించిన ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. కొన్ని ప్రాజెక్టులు, పాటల్లో పనిచేసినప్పటికీ తనకు రావాల్సిన పారితోషికం పూర్తిగా అందలేదని ఆమె తెలిపారు. తాను పనిచేసిన ప్రాజెక్టులకు సంబంధించిన చెల్లింపులు ఏజెన్సీలకు చేశామని కొందరు నిర్మాతలు చెప్పేవారని, అయితే చివరకు తన చేతికి మాత్రం డబ్బులు వచ్చేవి కావని నోరా పేర్కొన్నారు. ఈ సమస్యను పరిష్కరించుకునేందుకు ప్రయత్నిస్తున్న సమయంలోనే ఆమెకు 'బిగ్ బాస్' నుంచి అవకాశం వచ్చిందని చెప్పారు.ఇటీవల ఓ పాడ్‌కాస్ట్‌లో పాల్గొన్న నోరా ఫతేహి తన కెరీర్ ప్రారంభ దశకు సంబంధించిన ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. కొన్ని ప్రాజెక్టులు, పాటల్లో పనిచేసినప్పటికీ తనకు రావాల్సిన పారితోషికం పూర్తిగా అందలేదని ఆమె తెలిపారు. తాను పనిచేసిన ప్రాజెక్టులకు సంబంధించిన చెల్లింపులు ఏజెన్సీలకు చేశామని కొందరు నిర్మాతలు చెప్పేవారని, అయితే చివరకు తన చేతికి మాత్రం డబ్బులు వచ్చేవి కావని నోరా పేర్కొన్నారు. ఈ సమస్యను పరిష్కరించుకునేందుకు ప్రయత్నిస్తున్న సమయంలోనే ఆమెకు 'బిగ్ బాస్' నుంచి అవకాశం వచ్చిందని చెప్పారు.తొలినాళ్లలో రియాలిటీ షోలపై తనకు పెద్దగా ఆసక్తి ఉండేది కాదని నోరా వెల్లడించారు. అందుకే బిగ్ బాస్ నిర్వాహకులు సంప్రదించినప్పుడు మొదట తాను ఆ ఆఫర్‌ను తిరస్కరించానని చెప్పారు. అయితే షో ద్వారా లభించే పారితోషికం గురించి తెలుసుకున్న తర్వాత తన నిర్ణయాన్ని మార్చుకున్నట్లు నోరా తెలిపారు. అదే సమయంలో బిగ్ బాస్ వంటి భారీ





# బిగ్‌బాస్ 10 మూడో వారం ఎలిమినేషన్‌ఊహించని కంటెస్టెంట్ బయటకు నిరాశలో ఫ్యాన్స్

బిగ్ బాస్ తెలుగు సీజన్ 10 ఆసక్తికరంగా, రసవత్తరంగా సాగుతోంది. ఇప్పటికే ఈ సీజన్ లో విజయవంతంగా రెండు వారాలు పూర్తయ్యాయి. ఇప్పుడు మూడో వారం కూడా ఎండింగ్ కు వచ్చేసింది. దీంతో ఎప్పటిలాగే ఎలిమినేషన్ ఎవరన్నది ఉత్కంఠగా మారింది. ఇప్పటికే వీకెండ్ ఎపిసోడ్స్ లో భాగంగా నాగార్జున ఎంట్రీ ఇచ్చి కంటెస్టెంట్లతో మాట్లాడుతున్నారు. తప్పులు చేసిన వారితో తనదైన శైలిలో ఆడుకుంటున్నారు. ఈ నేపథ్యంలో మూడో వారం ఎవరు బిగ్ బాస్ హౌస్ నుంచి ఎలిమినేట్ అవుతారన్నది ఆసక్తికరంగా మారింది. ఇప్పటివరకు చాలా మంది ఓటింగ్ లో అట్టడుగున ఉన్న యాంకర్ వర్షిణీ హౌస్ నుంచి బయటకు వస్తుందనుకుంటున్నారు. అయితే ఇక్కడే ఓ ట్విస్ట్ ఇచ్చాడు బిగ్ బాస్. ఎవరూ ఊహించని విధంగా ఓ టాప్ మేల్ కంటెస్టెంట్ బిగ్ బాస్ హౌస్ నుంచి ఎలిమినేట్ అయ్యి బయటకు రానున్నాడని సమాచారం. మూడో వారం ఎలిమినేషన్స్ కు సంబంధించి బిగ్ బాస్ 10 నామినేషన్స్ లో త్రిగుణ్, సుధీర్ రెడ్డి, అమన్, చరణ్, వంశీ, షాలిని, వర్షిణి, సింగర్ ఝాన్సీ ఉన్నారు. ప్రస్తుతమున్న ఓటింగ్ ట్రెండస్ ప్రకారం త్రిగుణ్ టాప్‌లో కొనసాగుతున్నాడు. ఎవరూ ఊహించని విధంగా గత రెండు వారాలు బాటమ్ లో ఉన్న సుధీర్ రెడ్డి ఇప్పుడు ఏకంగా టాప్ 2కి దూసుకొచ్చాడు. ఇక చరణ్ మూడో స్థానంలో కొనసాగుతున్నాడు.ఇక టాప్-4 ప్లేస్ లో అమన్ ఉండగా, వంశీ ఐదో స్థానంలో కొనసాగుతున్నాడు. ఆరో ప్లేస్ లో వర్షిణీ ఉండగా, ఏడో ప్లేసులో షాలినీ, ఎనిమిదో స్థానంలో సింగర్ ఝాన్సీ ఉన్నారు. అయితే సింగర్ ఝాన్సీకి సోషల్ మీడియాలోనూ ఫుల్ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. పైగా ఆమెకు రైతు బిడ్డ ట్యాగ్ కూడా ఉంది. దీంతో ఆమె ఎలిమినేట్ అయ్యే ఛాన్స్ లేదు. ఇక షాలినీ కూడా గేమ్ బాగా ఆడుతోంది. సామాజిక మాధ్యమాల్లోనూ ఆమెకు మంచి సపోర్ట్ ఉంటోంది. ఇక మిగిలింది యాంకర్ వర్షిణీ, టెంపర్ వంశీ. ప్రస్తుతం వీరిద్దరి మధ్యనే ఎలిమినేషన్ ప్రాసెస్ జరుగుతోంది. అయితే ఎలిమినేషన్ కు సంబంధించి వర్షిణి జస్ట్ లో మిస్ అయ్యిందని, వంశీ

# నాని 'ది ప్యారడైజ్' సినిమాను రిజెక్ట్ చేసిన స్టార్ హీరోయిన్ ఎవరో తెలుసా



నాచురల్ స్టార్ నాని హీరోగా నటించిన లేటెస్ట్ సినిమా ది ప్యారడైజ్ బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు రాబడుతోంది. మొదటి షోకే మిక్స్ డ్ టాక్ వచ్చినప్పటికీ ఈ సినిమాకు రికార్డు కలెక్షన్లు వస్తున్నాయి. ఇప్పటికే ఈ సినిమా రెండు రోజులకు కలిపి ఏకంగా 114 కోట్ల గ్రాస్ వసూళ్లను రాబట్టినట్లు చిత్ర నిర్మాతలు అధికారికంగా ప్రకటించారు. శ్రీకాంత్ ఓదెల తెరకెక్కించిన ఈ యాక్షన్ ఎంటర్ టైనర్ లో నాని జడల్ అనే పాత్రలో అద్భుతంగా నటించాడు. అలాగే హీరోయిన్ గా కయాదు లోహార్ సుబ్బు అనే పాత్రలో క్యూట్ గా కనిపించింది. వీరితో పాటు మోహన్ బాబు, రాఘవ్ జుయెల్, సంపూర్ణేష్ బాబు, సోనాల్ కులకర్ణి తదితరులు ఈ మూవీలో ప్రధాన పాత్రలు పోషించారు. ఇదిలా ఉంటే రికార్డు కలెక్షన్లతో దూసుకుపోతోన్న ది ప్యారడైజ్ సినిమా గురించి ఒక ఆసక్తికర విషయం వెలుగులోకి వచ్చింది. అదేంటంటే.. ఈ సినిమాలో హీరోయిన్ పాత్ర కోసం ముందుగా కయాదు లోహర్ ను ఎంపిక చేయలేదట. వేరొ స్టార్ హీరోయిన్ ఈ సినిమాని రిజెక్ట్ చేయడంతో తిరిగి చిత్ర నిర్మాతలు కయాదును ఎంపిక చేశారని తెలుస్తోంది. మరి మొదటగా సుబ్బు పాత్ర కోసం దర్శక నిర్మాతలు అనుకున్న స్టార్ హీరోయిన్ ఎవరో తెలుసా?దేవర సినిమా తో తెలుగు సినిమా ఇండస్ట్రీకి పరిచయమైంది బాలీవుడ్ క్రేజీ హీరోయిన్ జాన్వీ కపూర్. ఈ సినిమా తర్వాత చాలా గ్యాప్ తీసుకున్న ఆమె రామ్ చరణ్ పెద్ది

# నాని 'ది ప్యారడైజ్' సక్సెస్ మీట్.. మరోసారి గొప్ప మనసు చాటుకున్న మోహన్ బాబు




ప్రస్తుతం రెండు తెలుగు రాష్ట్రాల్లో 'ది ప్యారడైజ్' సినిమా ఫీవర్ నడుస్తోంది. ఎక్కడ చూసినా ఈ సినిమా పేరే వినిపిస్తోంది. ముఖ్యంగా సోషల్ మీడియాలో అయితే ఈ మూవీ పేరు తెగ మార్మోగుతుంది. స్వయంగా మాజీ మంత్రి, బీఆర్ ఎస్ అగ్రనేత కేటీఆర్ సైతం ది ప్యారడైజ్ సినిమాను చూసేందుకు థియేటర్ కు వెళుతున్నాననడం ఆసక్తికరంగా మారింది. దసరా ఫేమ్ శ్రీకాంత్ ఓదెల తెరకెక్కించిన ఈ పీరియాడికల్ యాక్షన్ ఎంటర్ టైనర్ లో జడల్ అనే పాత్రలో నాని అదరగొట్టాడు. హీరోయిన్ గా కయాదు లోహర్ అందంగా కనిపించింది. ఇక శికంజా మాలిక్ అనే క్రూరమైన విలన్ పాత్రలో కలెక్షన్ కింగ్ మోహన్ బాబు అదరగొట్టారు. కొన్ని సీన్లలో అయితే మోహన్ బాబు నట విశ్వరూపం చూపించారని క్రిటిక్స్ చెబుతున్నారు. ఇక సినిమాకు మొదటి రోజే మిక్స్ డ్ టాక్ వచ్చినా కలెక్షన్లు మాత్రం ఓ రేంజ్ లో వస్తున్నాయి. ఇప్పటికే ఈ సినిమాకు రెండు రోజుల్లో కలిపి రూ. 114 కోట్ల వసూళ్లు వచ్చినట్లు చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది .ఈ నేపథ్యంలో ది ప్యారడైజ్ చిత్ర బృందం శనివారం (సెప్టెంబర్ 26) సక్సెస్ మీట్ నిర్వహించింది. నాని, శ్రీకాంత్ ఓదెల, మోహన్ బాబుతో సహా చిత్ర బృందమంతా ఈ కార్యక్రమానికి హాజరైంది. ఈ సందర్భంగా మాట్లాడిన మోహన్ బాబు చాలా ఎమోషనల్ అయ్యారు.ఈ సందర్భంగా తనకు తమ్ముడిలాంటి గద్దర్‌ను గుర్తుచేసుకున్నారు మోహన్ బాబు. గద్దర్ కుటుంబంతో తనకున్న అనుబంధాన్ని చెబుతూ పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. 'నాకు తమ్ముడి లాంటి వారు గద్దర్. ఆయన పిల్లలు మా స్కూల్‌లోనే చదువుకున్నారు. రచయితలు అంటే నాకు చాలా ఇష్టం' అని ఎమోషనల్ అయ్యారాయన. ఈ సందర్భంగా ఓ రచయిత మృతి చెందిన విషయం తనకు తెలిసిందని గుర్తుచేసుకున్న మోహన్‌బాబు.. ఆయన కుమారుడిని వేదికపైకి పిలిపించి మాట్లాడారు. అతడు ప్రస్తుతం ఏం

Printed, published &owned. By ravula rajesham printed at. JORDAR publication H.NO.2-5_146 . jammikunta.dist. karimnagar Telangana state 505122..editor.ravula rajesham, email. editor jordar@gmail.com. cellphone 7780185674 PRGi numberTG TEL/25/A5224